
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
శనివారం 16 నవంబరు 2024


5


అమరావతి: కృష్ణానదిలో హంసవాహనంపై స్వామివార్ల తెప్పోత్సవం


కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వరస్వామికి జలాభిషేకం
పాలతో..
కుంకుమతో..
పసుపుతో..
విభూదితో..
చెక్కరతో..
ఫలాలతో
విశేష అలంకారం

దీపోత్సాహం


అమరావతి: ప్రత్యేక అలంకరణలో అమరేశ్వరుని మూలవిరాట్


అమరావతిలో నక్షత్రహారతి ఇస్తున్న అర్చకులు

- కోలాహలంగా కార్తీకపౌర్ణమి
- భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు
- వైభవంగా కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం
- సూర్యలంక తీరంలో జలవందనం జనసంభరం
- కోటప్పకొండలో త్రికోటేశ్వరస్వామికి విశేష అభిషేకాలు
- అమరావతిలో పుణ్య హారతులతో పులకించిన కృష్ణమ్మ


కోటప్పకొండలో నంది విగ్రహం వద్ద దీపారాధనలు చేస్తున్న భక్తులు


కార్తీక పౌర్ణమి సందర్భంగా సూర్యలంక తీరానికి పోటెత్తిన భక్తులు


బాపట్ల సూర్యలంక సముద్రతీరంలో కార్తీకదీపాలు వెలిగిస్తున్న భక్తులు

నరసరావుపేట, అమరావతి, బాపట్ల, పెదకాకాని, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శైవక్షేత్రాలు, కృష్ణానది, సముద్ర తీర ప్రాంతాలు, గృహాలు దీపాల వెలుగులతో కాంతులీనాయి. హరహర మహాదేవ శంభోశంకర నామస్మరణతో ఆలయాలు, నదీ, సముద్ర తీర ప్రాంతాలు మారుమ్రోగాయి. కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతోనూ, ఉత్సాహంగా శుక్రవారం జరుపుకున్నారు. భక్తులతో జిల్లాలోని శైవక్షేత్రాలు కిటకిటలాడాయి. కృష్ణానదీ తీరంతో పాటు బాపట్ల జిల్లా పరిధిలోని సముద్ర తీరం భక్తులతో పోటెత్తింది. పుణ్యస్నానాలాచరించిన భక్తులు కార్తీక దీపారాధనలు చేసి గౌరమ్మకు పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. పౌర్ణమిని పురష్కరించుకుని ఆలయాల్లో రుద్రాభిషేకాలు వైభవంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారు జామునే ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయాల వద్ద శివలింగాకరంలో కోటి దీపోత్సం నిర్వహించారు. కోటప్పకొండ, అమరావతి, పెదకాకాని ఆలయాల్లో స్వామివార్ల దర్శనాలకు భక్తులు బారులు తీరారు. ఆలయ ప్రాంగణాల్లో కోటి దీపోత్సవం, జ్వాలా తోరణం కార్యక్రమాలను భక్తులు తిలకించి పులకించిపోయారు.

- కోటప్పకొండలో త్రికోటేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అభిషేకాల నిర్వహించి కోటయ్య స్వామికి విశేష అలంకారం చేశారు. వేలాది భక్తులతో గిరి ప్రదక్షణ కోలాహలంగా సాగింది. రాత్రి నేత్రపర్వంగా జ్వాలా తోరణం జరిగింది. ఈ సందర్భంగా స్వామికి అఖండ పూజ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.
- పంచారామ పుణ్యక్షేత్రాల్లో ప్రథమ ఆరామమైన అమరారామం అమరావతికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున నుంచే భక్తులు కృష్ణానదిలో పుణ్యస్నానాలు చేసి కార్తీక దీపాలను వెలిగించారు. బాణలింగానికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దంపతులు స్వామివార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించి, కృష్ణవేణికి చీర సారె సమర్పించారు. దూప, పంచ, నంది, కుంభ, నక్షత్ర, కర్పూర హారతులను నదీమాతకు సమర్పించగా స్నానఘాట్ల నుంచి వేలాది మంది భక్తులు కనులారా వీక్షించారు. విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించిన హంస వాహనంపై బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి తెప్పోత్సవం కృష్ణానది అలలపై కన్నుల పండువగా జరిగింది.
- ప్రముఖ పర్యాటక కేంద్రం సూర్యలంక జనసంద్రంతో పులికించింది. పెద్దసంఖ్యలో భక్తులు తీరంలో దీపాలను వెలిగించి సముద్రుడికి, తారకేశ్వరస్వామి, శ్రీఆంజనేయస్వామిలకు ప్రత్యేక పూజలు చేశారు. సుమారు లక్ష మంది భక్తులు తీరంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు. తీరంలో సాగరహారతి అట్టహాసంగా జరిగింది. తీరం ఒడ్డున ఏర్పాటు చేసిన శివలింగానికి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ దంపతులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితుల సమక్షంలో సముద్రుడికి సాగర హారతులను ఇచ్చారు.
- పెదకాకాని మల్లేశ్వరస్వామి సన్నిధి కార్తీక దీపాల వెలుగులతో నిండిపోయింది. ఆలయ ప్రాంగణంలో భక్తులు కార్తీక దీపారాధనలు చేశారు. హైకోర్టు విశాంత్ర న్యాయమూర్తి జస్టిస్ బి.శివశంకర్, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దంపతులు స్వామివారిని దర్శించుకునిని అభిషేక సేవలో పాల్గొన్నారు.


మంగళగిరి: గండబేరుండ జ్వాలా దీపాన్ని వెలిగిస్తున్న మంత్రి నారా లోకేశ్


కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో జ్వాలాతోరణం


అమరావతి: కృష్ణమ్మ ఆలలపై కార్తీకదీపాలు వదులుతున్న భక్తులు

నరేంద్ర వర్గం.. నిర్వేదం



- చీఫ్‌విప్ పదవి ఆశించి ధూళిపాళ్ల భంగపాటు
- విప్ ప్రతిపాదనపై ఎమ్మెల్యే నరేంద్ర విముఖత
- రెండు రోజులుగా అసెంబ్లీ సమావేశాలకు మొక్కుబడిగా హాజరు
- తమ నేతకు అన్యాయం జరిగిందని అనుయాయుల అసంతృప్తి

గుంటూరు, పొన్నూరుటౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు నుంచి ఆరు సార్లు విజయం సాధించి పార్టీ కోసం అహరహం శ్రమించే తమ నేత ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌కు కూటమి ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యం దక్కలేదని నియోజకవర్గ టీడీపీ శ్రేణులు నిర్వేదంలో ఉన్నారు. నరేంద్రకు అన్యాయం జరిగిందంటూ రెండు రోజులుగా వివిధ సామాజిక వర్గాల నేతలు పత్రికా ప్రకటనలతో తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఫలితాలు వెలువడిన వెంటనే ఈ పర్యాయం చంద్రబాబు కేబినెట్‌లో నరేంద్రకు చోటు దక్కుతుందని, ఆ తర్వాత కీలక పదవి వస్తుందని ఆశించి భంగపడ్డారు. 2014లో ఐదో సారి గెలుపొందినప్పుడే నరేంద్రకు మంత్రి పదవి ఖాయమని భావించారు. అప్పట్లో టీడీపీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు తమకు ఇవ్వకపోయినా పర్వాలేదు.. నరేంద్రకు ఇవ్వడానికి వీల్లేదని అడ్డుపడ్డారు. సంగం డెయిరీ ఛైర్మన్‌గా నరేంద్ర వ్యవహరిస్తున్నందున ఆయనకు ప్రత్యేకంగా మంత్రి ఇవ్వాల్సిన అవసరం లేదనే సాకు కూడా ప్రత్యర్థి వర్గం లేవనెత్తుతున్నది. 2019 ఎన్నికల్లో ఓటమి చెందిన నరేంద్ర ఐదేళ్లుగా పార్టీకి కొమ్ముకాస్తూ అధినేత చంద్రబాబుకు అండగా ఉంటూ వచ్చారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఆయనపై నిత్యం విమర్శలు చేస్తూ ఒక దశలో జగన్‌నా వెంట్రుక కూడా పీకలేడని విమర్శించి 32 రోజులు జైలు పాలయ్యారు. అయినా వెరవకుండా వైసీపీ ప్రభుత్వ తీరుపై పోరాటం ఆపలేదు. ఈ పర్యాయం ఆరో సారి నరేంద్ర విజయాన్ని సాధించగా తొలుత మంత్రి వర్గంలో చోటు లభిస్తుందని ఆయన అనుయాయులు భావించారు. అయితే కుల సమీకరణల్లో భాగంగా అవకాశం దక్కలేదు. ఆ తర్వాత చీఫ్‌విప్ పదవి దాదా పు ఖాయమని ప్రచా రం జరిగింది. అయితే పల్నాడు జిల్లాకు ఒక్క మంత్రి పదవి

(మిగతా 6వ పేజీలో..)

ధాన్యం కొనుగోలుకు 45 క్లస్టర్ పాయింట్లు

న్యూగుంటూరు మీదగా శబరిమలకు ప్రత్యేక రైళ్లు

పత్తి కొనుగోలుకు సాకులు చెప్పొద్దు

- తేమశాతంతో పని లేకుండా రైతులకు న్యాయం చేయండి
- దళారుల చెంతకు వెళ్లేలా చేయొద్దు
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని
- రైతుకు నష్టం జరిగితే ఊరుకోం : ఎమ్మెల్యే బూర్ల


సీసీఐ కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే రామాంజనేయులు

ఆటోనగర్.. ఇచట అన్నీ దొరుకును

- గుంటూరులో అతిపెద్ద ఆటోమొబైల్ స్పేర్ పార్ట్ మార్కెట్
- ఆటో మొదలు లారీల వరకూ.. ఏ విడిభాగాలైనా ఇక్కడే..
- వేల కోట్ల టర్నోవర్.. వేలాదిమందికి ఉపాధి కేంద్రంగా ఆటోనగర్
- లారీలు, ట్యాంకర్లను సైతం తుక్కు చేసే సామర్థ్యం మెకానిక్‌ల సొంతం

8



6
ఏఎన్‌యూ ఎల్ఎల్‌బీ ఆనర్స్ డిగ్రీ ఫలితాలు విడుదల

భళా.. బాలోత్సవ్

- నేత్రానందంగా వీవీఐటీ కళాశాల ప్రాంగణం
- పోటా పోటీగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు
- అబ్బుర పరుస్తున్న నాటికలు

8



పులివెందుల ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలి

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీకి గైర్హాజరవుతున్న జగన్మోహన్‌రెడ్డి ప్రవర్తనపై ప్రజలు మరోసారి ఆలోచన చేయాలని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా లేకపోతే సభకు రానని అనడం కరెక్టు కాదన్నారు. ఆయన అసెంబ్లీకి రాకపోవటం వలన మాకేమీ నష్టం లేదనీ, ఆయన నియోజకవర్గ ప్రజలకే నష్టం అని తెలిపారు. జగన్ రెడ్డిని గెలిపించిన పులివెందుల ప్రజలకు ఆయన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. జగన్‌రెడ్డి అసెంబ్లీకి రాకపోగా, ఆయన పార్టీ ఎమ్మెల్యేలను కూడా అసెంబ్లీకి వెళ్లవద్దని చెప్పడం ఆయన పెత్తందారి మనస్తత్వానికి నిదర్శం అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ సగం రోజులు గడిచి పోయాయని, మిగిలిన ఐదారు రోజులైనా సభకు రావాలని విజ్ఞప్తి చేశారు. మిగిలిన ఎమ్మెల్యేల హక్కులను జగన్‌రెడ్డి హరించ వద్దని హితవు చెప్పారు.

ఏఎన్‌యూ ఎల్‌ఎల్‌బీ హానర్స్ డిగ్రీ ఫలితాలు విడుదల

పెదకాకాని, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ విభాగంలో నిర్వహిస్తున్న మొదటి ఏడాది బీఏఎల్‌ఎల్‌బీ హానర్స్, బీబీఏ ఎల్‌ఎల్‌బీ హానర్స్ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలను శుక్రవారం తాత్కాలిక వీసీ ఆచార్య కె.గంగాధర రావు, తాత్కాలిక రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి విడుదల చేశారు. బీఏ ఎల్‌ఎల్‌బీ హానర్స్‌లో 25 మందికి 24 మంది, బీబీఏ ఎల్‌ఎల్‌బీ హానర్స్ కోర్సులో 25 మందికి 23 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఎ.శివప్రసాద్‌రావు తెలిపారు. రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు ఈ నెల 19 లోగా ఒక్కొక్క పేపర్‌కు రూ.1820 చెల్లించి దరఖాస్తులను పంపాలని సూచించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.సురేష్ కుమార్, బీఆర్ అంబేడ్కర్ స్కూల్ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ విభాగాధిపతి ఆచార్య ఎల్. జయశ్రీ, బీవోఎస్ ఛైర్మన్ ఆచార్య ఎస్.రంగయ్య, విభాగం అధ్యాపకులు ఎస్.చంద్రశేఖర్, డాక్టర్ జి.సతీష్ కుమార్ బి.శ్రీరామ్ కోదండరాం తదితరులు పాల్గొన్నారు.

న్యూగుంటూరు మీదగా శబరిమలకు ప్రత్యేక రైళ్లు

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): శబరిమల వెళ్లే యాత్రికుల రద్దీ దృష్ట్యా న్యూగుంటూరు రైల్వేస్టేషన్ మీదగా శబరిమలకు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఎ.శ్రీధర్ తెలిపారు. నంబరు. 07145 మచిలీపట్నం - కొల్లాం స్పెషల్ ఈ నెల 18, 25 తేదీల్లో మధ్యాహ్నం 3.15కి బయలుదేరి సాయంత్రం 6 గంటలకు న్యూగుంటూరు, 6.48కి తెనాలి, రాత్రి 7.22కి బాపట్ల, 7.38కి చీరాల, మరుసటి రోజు సాయంత్రం 6.35కి కొట్టాయం, రాత్రి 7.27కి చెంగనూరు, 9 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. నంబరు. 07146 కొల్లాం - మచిలీపట్నం ప్రత్యేక రైలు ఈ నెల 20, 27(బుధవారం) తేదీల్లో వేకువజామునకు ముందు 2.30కి బయలుదేరి గురువారం వేకువజామునకు ముందు 1.18కి చీరాల, 1.28కి బాపట్ల, 2.08కి తెనాలి, 2.50కి న్యూగుంటూరు, ఉదయం 7 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది.

తెనాలి, బాపట్ల, చీరాల మీదగా మరికొన్ని రైళ్లు

ఈ నెల 22, 29 (శుక్రవారం) తేదీల్లో నంబరు. 07143 మౌలాలి - కొల్లాం రైలు ఉదయం 11.30కి బయలుదేరి కాజీపేట మార్గంలో ప్రయాణించి రాత్రి 7.48కి తెనాలి, 8.28కి బాపట్ల, 8.48కి చీరాల, మరుసటి రోజు సాయంత్రం 5.05కి కొట్టాయం, 5.46కి చెంగనూరు, రాత్రి 7 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. నంబరు. 07144 కొల్లాం - మౌలాలి రైలు ఈ నెల 24, డిసెంబరు 1 (ఆదివారం) ప్రారంభ సమయం (శనివారం అర్ధరాత్రి దాటాక) 2.30కి బయలుదేరి సోమవారం వేకువజామునకు ముందు 12.48కి చీరాల, 12.58కి బాపట్ల, 1.28కి తెనాలి, ఉదయం 10 గంటలకు మౌలాలి చేరుకొంటుంది.

కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు నడపాలి

జనవరి నెలలో జరగనున్న కుంభమేళాకు గుంటూరు నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ప్రత్యేక రైళ్లను నడిపేందుకు ప్రతిపాదించాలని జెడ్‌ఆర్‌యూసీసీ మాజీ సభ్యుడు ఉప్పులూరి శశిధర్ చౌదరి గుంటూరు డీఆర్ఎంకు లేఖ రాశారు. కుంభమేళా జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు జరగనుందన్నారు. గంగా పుష్కరాల సమయంలో గుంటూరు - బనారస్ ప్రత్యేక రైలుని మూడు ట్రిప్పులు నడపగా యాత్రికుల నుంచి విశేష ఆదరణ లభించింది. అలానే తాజాగా గుంటూరు మీదగా నడుపుతున్న సికింద్రాబాద్ - లక్నో గరీబ్‌రథ్ రైలుకు కూడా ప్రయాణికుల నుంచి డిమాండ్ ఏర్పడిందన్నారు. దీని దృష్ట్యా కుంభమేళాకు సాధ్యమైనన్ని ఎక్కువ ట్రిప్పుల్లో ప్రత్యేక రైలుని ప్రతిపాదించాలని విజ్ఞప్తి చేశారు.

పత్తి కొనుగోలుకు సాకులు చెప్పొద్దు

● తేమశాతంతో పని లేకుండా రైతులకు న్యాయం చేయండి
● దళారుల చెంతకు వెళ్లేలా చేయొద్దు
● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని
● రైతుకు నష్టం జరిగితే ఊరుకోం : ఎమ్మెల్యే బూర్ల



సీసీఐ కేంద్రంలోని పత్తిలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే రామాంజనేయులు

గుంటూరు సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): 'పత్తి రైతులకు కేంద్రం ప్రకటించిన మద్దతు ధర వచ్చినా ఎకరాకు రూ.20 వేల వరకు నష్టపోతారు. అటువంటి పరిస్థితిలో సీసీఐ కేంద్రానికి వచ్చిన పత్తి ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి వెళ్లటానికి వీల్లేదు. అవసరమైతే తేమ శాతం కొద్దిగా ఎక్కువగా ఉన్నా కొనుగోలు చేయండి. ఎట్టిపరిస్థితుల్లోనూ రైతులు దిక్కుతోచని స్థితిలో దళారుల వద్దకు వెళ్లటానికి వీల్లేదు. పత్తి కొనకుండా ఉండటానికి సాకులు చెప్పొద్దు' అని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం వట్టిచెరుకూరు మండలం కుర్నూతలలోని గాయత్రి కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పెమ్మసాని పత్తి రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను సావధానంగా ఆలకించారు. తేమశాతం ఎక్కువగా ఉందని పత్తిని కొనుగోలు చేయటం లేదని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పత్తి కొనుగోలుకు వివిధ రకాల సాకులు చెబుతున్నారని తెలిపారు. రైతులు వాస్తవానికి పత్తిని ఆరబెట్టే సీసీఐకి తెస్తారని, అయితే ఈ ఏడాది వాతావరణం అంత అనుకూలంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి సాగు చేసిన రైతుల్లో చాలామంది కౌలుదారులు ఉన్నారని, వారికి పంటను నిల్వ చేసుకునేందుకు సరైన వసతి లేదని తెలిపారు. తేమ శాతం ఎక్కువగా ఉన్న పత్తిని కొనుగోలు చేయటం వల్ల సీసీఐకి జరిగే నష్టం ఏమిటని మంత్రి బయ్యర్‌ను ప్రశ్నించారు. తేమశాతం ఎక్కువగా ఉన్న పత్తిని కొనుగోలు చేయటం వల్ల జిన్నింగ్ వేసిన తర్వాత రంగు మారుతుందని, బరువులో కూడా తేడా వస్తుందని బయ్యర్, సీసీఐ అధికారులు మంత్రికి చెప్పారు. అనంతరం మంత్రి అప్పటికే అక్కడకు రైతులు తీసుకువచ్చిన పత్తిలో ఉన్న తేమ శాతాన్ని పరిశీలించారు. ఒకే లాట్‌లో నాలుగు సార్లు తేమశాతం చూడగా, మూడుసార్లు 12 శాతం, ఒకసారి 15 శాతం ఉన్నట్లు రావడంతో కేంద్ర మంత్రి సైతం ఆశ్చర్య పోయారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పత్తి రైతులు కష్టాల్లో ఉన్న సంగతిని గుర్తెరిగి వారికి సీసీఐ న్యాయం చేయాలని అన్నారు. తేమ ఎక్కువగా ఉందని పత్తిని సీసీఐ కొనకపోతే రైతు దాన్ని మళ్లీ ఎక్కడకో తీసుకువెళ్లాలంటే రవాణా ఖర్చు తడిసి మోపెడు అవుతుందన్నారు. దళారులకు విక్రయించే పరిస్థితి రాకుండా చూడాలని సీసీఐ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రైతులకు అన్యాయం జరుగుతూ ఉంటే తాను చూస్తూ కూర్చోనని స్పష్టం చేశారు. తేమతో సంబంధం లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని సీసీఐ అధికారులకు సూచించారు. తరుగు పేరుతో కోతలు విధించవద్దని అన్నారు. గుంటూరు జిల్లాలో 52 వేల హెక్టార్లలో, 8.40 లక్షల టన్నుల పత్తి పంట వచ్చే అవకాశం ఉన్నందున సీసీఐ రైతుల పక్షాన నిలబడి మేలు చేయాలని సూచించారు.

అన్ని సెంటర్లు తెరవాల్సిందే

పేరుకు రాష్ట్ర వ్యాప్తంగా 33 సెంటర్లు ఉన్నట్లు చెబుతోందని, తెరిచింది మాత్రం రెండు, మూడు సెంటర్లు మాత్రమేనని ఎమ్మెల్యే రామాంజనేయులు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని వద్ద ప్రస్తావించారు. వెంటనే సీసీఐ మేనేజర్ అమర్నాథ్ రెడ్డితో మంత్రి పెమ్మసాని ఫోన్‌లో మాట్లాడారు. ఎన్ని సెంటర్లు అయితే జిన్నింగ్‌కు టెండర్లు దక్కించుకున్నాయో వాటన్నింటినీ వెంటనే తెరవాలని సూచించారు. ఎవరికి ఎక్కడ ఇష్టం ఉంటే అక్కడ అమ్ముకునే అవకాశం కల్పించాలని సూచించారు.

కేంద్రం దృష్టికి మిర్చి ధర సమస్య

ఈ సందర్భంగా మిర్చి రైతులు కొందరు రోజు రోజుకు ధర పతనం అవుతుందని కేంద్ర సహాయ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఏడాది పంట తక్కువగా ఉన్న ధర పతనం అయిందని ఎమ్మెల్యే రామాంజనేయులు వివరించారు. ఈ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు. అవసరం అయితే మార్కుఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు చేసేలా చూడాలని రైతులు కోరారు.

ఎరువుల వ్యాపారులు పద్ధతి మార్చుకోవాలి

ఎరువుల షాపుల్లో బస్తాకు రూ.100 అదనంగా వసూలు చేస్తున్నారని కొందరు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దానిపై మంత్రి స్పందిస్తూ ఎరువుల వ్యాపారులు పద్ధతి మార్చుకోవాలని, లేకపోతే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో జేసీ భార్గవ్ తేజ, మార్కెటింగ్ జేడీ కాకుమాను శ్రీనివాసరావు, డీఏవో నున్న వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ ఏడీ రాజబాబు పాల్గొన్నారు.

పెట్టుబడిదారుల చేతుల్లోకి విద్యుత్ రంగం

● సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు



మాట్లాడుతున్న నర్సింగరావు, పాల్గొన్న సీపీఎం నాయకులు

గుంటూరు (తూర్పు), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): బడా పెట్టుబడిదారులకు విద్యుత్ రంగాన్ని అప్పజెప్పటమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు అన్నారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (యూఈఈయూ), యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (యూఈసీడబ్ల్యూయూ) సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేట గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో 'విద్యుత్ రంగం - ప్రభుత్వ విధానాలు - సవాళ్లు' అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. యూఈఈయూ, యూఈసీడబ్ల్యూయూ రాష్ట్ర అధ్యక్షులు డి.సూరిబాబు, జె.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. నర్సింగరావు మాట్లాడుతూ విద్యుత్ రంగం ఆస్తుల విలువ రూ. 82 లక్షల కోట్లనీ, దీనిని అంబానీ, అదానీ వంటి బడా పెట్టుబడిదారులకు అప్పగించటానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. చండీగఢ్, మహారాష్ట్ర పలు రాష్ట్రాల్లో పెట్టుబడిదారులకు అప్పగించటాన్ని ఉద్యోగులు అడ్డుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారం మోపారని శ్వేత పత్రంలో పేర్కొన్న చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక భారాలు తగ్గించారా అని ప్రశ్నించారు. నాలుగు నెలల్లోనే రూ. 6 వేల కోట్లపైగా ట్రూప్ ఛార్జీలు పెంచారని, మరో రూ. 11వేల కోట్లు పెంచటానికి సిద్ధం అయ్యారన్నారు. గత ప్రభుత్వం హయాంలో షిరిడి సాయి కంపెనీతో జరిగిన ఒప్పందాల్లో అవినీతి జరిగిందని ఆరోపించారనీ, మరి అదే కంపెనీని ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. వైసీపీ, కూటమి ప్రభుత్వాలు రెండూ ప్రజలపై భారాల విషయంలో ఒకటేనని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ రంగాన్ని పరిరక్షించుకోవటానికి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సదస్సులో నాయకులు ముజఫర్ అహ్మద్, కె.ఉమామహేశ్వరరావు, నాగబ్రహ్మచారి, వై.నేతాజి, ఆంజనేయులు నాయక్ పాల్గొన్నారు.

నరేంద్ర వర్గం.. నిర్వేదం

(5పేజీ తరువాయి)

కూడా లేకపోవడంతో ఆ ప్రాంతానికి ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు ఆలోచన చేయడంతో నరేంద్ర పేరు వెనక్కు వెళ్లిపోయింది. వినుకొండ నుంచి గెలుపొందిన జీవీ ఆంజనేయులును చీఫ్‌విప్ పదవి వరించింది. ఈ క్రమంలో నరేంద్రకు విప్ పదవి ఇస్తామని ప్రతిపాదించగా ఆయన సుముఖత వ్యక్తం చేయనట్లు తెలిసింది. కేబినెట్ హోదా స్థాయి పదవిని ఆశిస్తున్నట్లు నరేంద్ర అధిష్ఠానానికి తెలియజేసినట్లు సమాచారం. కాగా నరేంద్రకు చీఫ్‌విప్ పదవి రాలేదని తెలిసినప్పటి నుంచి పార్టీ శ్రేణులు అసంతృప్తి గళం వినిపిస్తున్నాయి. నరేంద్ర కూడా కొంత మనస్థాపానికి గురై రెండు రోజులుగా అసెంబ్లీ సమావేశాలకు మొక్కుబడిగా హాజరవుతున్నారు.

ప్రతిసారీ నిరాశే

రాష్ట్ర ప్రభుత్వ పదవుల పందేరంలో పొన్నూరు నియోజకవర్గానికి సరైన ప్రాధాన్యం లభించడంలేదని టీడీపీ శ్రేణులు అసంతృప్తి, ఆవేదనకు గురవుతున్నాయి. నియోజకవర్గాన్ని టీడీపీకి కంచుకోటగా నిలిపిన ఘనత ధూళిపాళ్ల కుటుంబానిది. ధూళిపాళ్ల వీరయ్య చౌదరి పొన్నూరు ఎమ్మెల్యేగా ఎన్నికై 1989 వరకు రెవెన్యూ శాఖ మంత్రిగా పనిచేశారు. 1994లో రోడ్డు ప్రమాదంలో వీరయ్యచౌదరి మృతి చెందగా ఆయన వారసుడిగా నరేంద్ర రాజకీయ ఆరంగేట్రం చేశారు. ఆయన వరసుగా ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైయ్యారు. 2019 ఎన్నికలో స్వల్ప తేడాతో ఓటమి పాలైనా తిరిగి 2024లో అఖండ విజయాన్ని సాధించారు. అయితే ప్రతిసారి నరేంద్ర పేరు మంత్రి పదవి రేసులో ఉండటం భంగపడటం నరేంద్రతో పాటు ఆయన అనుయాయులకు పరిపాటిగా మారింది. వీరయ్యచౌదరి తర్వాత 35 ఏళ్లుగా నియోజకవర్గానికి అమాత్య యోగం దక్కలేదు. నామినేటెడ్ పదవుల్లో సైతం పొన్నూరుకు సరైన ప్రాధాన్యం లేదని కార్యకర్తలు తీవ్ర నిరాశతో ఉన్నారు.

ధాన్యం కొనుగోలుకు 45 క్లస్టర్ పాయింట్లు

గుంటూరు సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలుకు గుంటూరు జిల్లాలోని 156 రైతు సేవా కేంద్రాలను 45 క్లస్టర్ పాయింట్లుగా ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ వెల్లడించారు. ఖరీఫ్ 2024-25 గానూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్-ఎ రకానికి క్వింటాలుకు రూ.2,320, సాధారణ రకానికి క్వింటాలుకు రూ.2,300 చెల్లించనున్నట్లు ప్రకటించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ భవనంలో 2024-25 ఖరీఫ్ కాలానికి సంబంధించిన ధాన్యం కొనుగోలు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోతాలు, కల్లాల వద్ద ధాన్యం వాహనాల్లోకి ఎక్కించటానికి కూలీలకు ఇవ్వాల్సిన హమాలి ఖర్చు, మిల్ పాయింటుకు చేర్చడానికి రవాణా ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఒకవేళ రైతులు సొంతంగా ఈ ఖర్చులు భరిస్తే ధాన్యం ఖరీదుతో పాటు సదరు సొమ్ము అకౌంట్లో 21 రోజుల్లోపు జమ చేస్తామన్నారు. ధాన్యం రవాణా జీపీఎస్ అమర్చిన వాహనాల్లో మాత్రమే చేయటం ద్వారా మిల్లు పాయింట్‌కు చేరే వరకు అధికారులు పర్యవేక్షించనున్నట్లు తెలియజేశారు. ధాన్యం రవాణాకి సంబంధించి రైతులు ఇబ్బంది పడకుండా, రవాణా శాఖ ముందుగానే జీపీఎస్ అమర్చిన వాహనాలు కొన్ని అందుబాటులో ఉంచాలని జేసీ ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యము, రైతు సేవ కేంద్రం నుంచి మిల్ పాయింట్‌కు చేరిన తదుపరి, అక్కడ మిల్లు యజమానులు రైతు సేవ కేంద్రంలో సాంకేతిక సిబ్బందిచే ధ్రువీకరించిన నాణ్యతా ప్రమాణాలపై అభ్యంతరాలను లేవనెత్తి, సమస్య సృష్టించకుండా కస్టోడియన్ అధికారి నియంత్రించాలన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ, బిజినెస్ మేనేజర్ హరిగోపాలం ప్రసంగించారు.

ఎరువు కాదది ఉప్పు

● ల్యాబ్ పరీక్షల్లో తేలింది ఇదే..
● ఆర్గానిక్ పేరిట రైతులకు టోకరా పెట్టాలనుకున్న కేటుగాళ్లు



ఆర్గానిక్ ఎరువులుగా చెబుతున్న ప్యాకెట్లను ల్యాబ్ పరీక్ష నిమిత్తం స్వాధీనం చేసుకుంటున్న అర్బన్ ఏవోలు (ఫైల్ ఫొటో)

గుంటూరు సిటీ, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని రైతులను బురిడీ కొట్టించాలనుకున్న కేటుగాళ్ల గుట్టు రట్టయింది. ఆర్గానిక్ ఎరువుల పేరిట చెలామణి చేస్తున్న వాటిలో ఉప్పు తప్ప మరేమీ లేదని తేలింది. సెప్టెంబరు 10వ తేదీన నగరంలోని ఏటుకూరు రోడ్డులో ఉన్న వీఆర్‌ఎల్ పార్సిల్‌లో వ్యవసాయ అధికారులు రూ.13.68 లక్షల విలువ చేసే 6వేల కిలోల బరువు కలిగిన ఆర్గానిక్ ఎరువులను స్వాధీనం చేసుకున్న విషయం విదితమే. 28.28.0, 00.52.34, 20.20.20, 13.0.45, 12.61.0, 13.40.13, 19.19.19, 13.0.45, 0.0.45 రకాల ఎరువులను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా వ్యవసాయ అధికారుల ప్రత్యేక తనిఖీల్లో భాగంగా పార్సిల్ కార్యాలయంలో పెద్ద మొత్తంలో ఆర్గానిక్ ఎరువుల పేరిట చెలామణిలోకి వచ్చిన నకిలీలను స్వాధీనం చేసుకున్నారు. వాటిల్లో 6 నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. ల్యాబ్ పరీక్షల్లో ఆరు నమూనాలు అవి అసలు ఎరువులే కాదని తేలింది. మార్కెట్‌లో అతి తక్కువ ధరకు లభ్యం అయ్యే ఉప్పు(సోడియం సల్ఫేటు)అని నిర్ధారించినట్లు తెలిసింది. వాటి వినియోగం వల్ల రైతులకు మేలు జరగక పోగా, భూమికి నష్టం వాటిల్లుతుంది. ప్రస్తుతం ల్యాబ్ పరీక్షలు ఆధారంగా తేలిన దాని ప్రకారం వాటిల్లో వాడిన ముడి పదార్థాల విలువ రూపాయిల్లో ఉంటుంది.

నేడు మెగా డీఎస్సీ ఉచిత శిక్షణ ప్రారంభం

● హాజరుకానున్న బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత

గుంటూరు (విద్య), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): బీసీ అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అందించే డీఎస్సీ ఉచిత శిక్షణను బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత నేడు గుంటూరులో లాంఛనంగా ప్రారంభించనున్నారు. స్థానిక రాజాగారితోటలోని బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ ప్రారంభించిన అనంతరం కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో జరిగే సమావేశంలో మంత్రి సవిత పాల్గొంటారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీ, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, బీసీ సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.మయూరి పాల్గొంటారు.

ఆర్వీఆర్‌జేసీ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక



విద్యార్థులతో ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్

గుంటూరు(విద్య), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక చౌడవరంలోని ఆర్వీఆర్అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో సూర్యటెక్ సొల్యూషన్స్ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 25 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రూ.4 లక్షల ప్యాకేజీ కంపెనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులను కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీ మోహన్, డాక్టర్ జగదీష్, కె.మద్దినేని, ఆర్అండ్‌డీ డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ సీహెచ్ శ్రీనివాసరావు, డాక్టర్ కె.సురేష్‌బాబు తదితరులు అభినందించారు.

పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను సజావుగా పరిశీలించాలి

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కృష్ణ - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నిక కోసం జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని టీడీపీ ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, టీడీపీ నాయకుడు తిలక్ తదితరులు కలెక్టరేట్‌కు వచ్చి ఈఆర్‌వో ఎస్ఎస్‌కే కాజావలిని కలిసి చర్చించారు. ఎన్నికల సంఘం నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలన్నారు. కొంతమంది బీఎల్‌వోలు ఓటరు దరఖాస్తుల పరిశీలనకు వెళ్లినప్పుడు అటెస్టు చేసిన సర్టిఫికేట్ల కాపీలు అడుగుతున్నట్లు తమకు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అలానే 10+2+3లో డిగ్రీ పాస్ అయ్యారా, లేదా అని కూడా ప్రశ్నిస్తున్నారని, కొందరైతే 10, ఇంటర్ సర్టిఫికేట్లు కూడా చూపమంటున్నారని చెప్పారు. దీనిపై ఈఆర్‌వో కాజావలి స్పందించి తాను బీఎల్‌వోలతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడానని చెప్పారు. ఈఆర్‌వో మాట్లాడుతూ దరఖాస్తుదారుడు నివేదించిన సర్టిఫికేట్లలో ఏమైనా అనుమానాలు ఉంటేనే ఒరిజినల్స్ చూపమని కోరాలని ఆదేశించామన్నారు. ఎవరైనా బీఎల్‌వో నిబంధనలకు విరుద్ధంగా సర్టిఫికేట్లు, అటెస్టెడ్ కాపీలు అడిగినట్లయితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. 3.30 లక్షల దరఖాస్తుల్లో 1.40 లక్షల పరిశీలన పూర్తి అయిందని, వాటిల్లో లక్ష ఆన్‌లైన్‌లో అప్‌లోడింగ్ చేశామన్నారు. ఈ నెల 20వ తేదీ లోపు దరఖాస్తుల పరిశీలన ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని బీఎల్‌వోలను ఆదేశించామన్నారు.

షాపులు పడ గొడతారా.. ఒక్కొక్కరి సంగతి తేలుస్తా

● వైసీపీ నేత బెదిరింపులు



చిరుమామిళ్లలో అక్రమంగా నిర్మించిన షాపులను పరిశీలిస్తున్న ఎంపీడీవో స్వరూపరాణి

నాదెండ్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): 'ఆ స్థలం నాది.. షాపులు పడగొడతారా.. ఒక్కొక్కరి సంగతి తేలుస్తా' అంటూ చిరుమామిళ్ల గ్రామానికి చెందిన వైసీపీ నేత, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మన్ సింగారెడ్డి కోటిరెడ్డి బెదిరింపులకు దిగారు. మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలో చెరువు పోరంబాకు అక్రమ రిజిస్ట్రేషన్, ఆ స్థలంలో నిర్మాణం చేసిన షాపింగ్ కాంప్లెక్స్‌పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో స్వరూపరాణి శుక్రవారం విచారణ జరిపారు. ఈ సందర్భంగా స్థలాన్ని కొనుగోలు చేసి షాపులు నిర్మించిన మేకల రామిరెడ్డితోపాటు ఫిర్యాదుదారులు భవనం శ్రీనివాసరెడ్డి, ఘంటా హరికృష్ణలను పంచాయతీ కార్యాలయంలో విచారణకు పిలిచారు. శ్రీనివాసరెడ్డి, హరికృష్ణలను విచారణ చేస్తున్న సమయంలో కోటిరెడ్డి కార్యాలయానికి వచ్చారు. ఫిర్యాదుదారులతో పాటు తదితరులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భవనం శ్రీనివాసరెడ్డి, కోటిరెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసుకొని కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకుంది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ పుల్లారావు సిబ్బందితో గ్రామానికి వచ్చారు. ఈలోగా కోటిరెడ్డి కార్యాలయం నుంచి బయటకు వెళ్లారు. అనంతరం ఎంపీడీవోకు అక్రమ నిర్మాణానికి సంబంధించిన ఫిర్యాదుదారులు అందజేశారు. విచారణలో సర్వేయర్ రాంబాబు, వీఆర్‌వో, కార్యదర్శి ప్రేమరాజు, రాకూర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దైవ దర్శనం చేసుకుని వస్తుండగా మృతి



సుబ్బారావు (ఫైల్)

రెంటచింతల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): దైవ దర్శనం చేసుకుని వస్తుండగా జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. రెంటచింతల గ్రామానికి చెందిన దండే సుబ్బారావు(38) కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని గురజాల మండలం దైద అమరలింగేశ్వర స్వామి దర్శనానికి బంధువులు, మిత్రులతో కలిసి ఆటోలో వెళ్లారు. అక్కడ కృష్ణానదిలో స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకున్న అనంతరం శుక్రవారం సాయంత్రం ఆటోలో రెంటచింతలకు బయలు దేరారు. కొద్ది నిమిషాలకే మూల మలుపు వద్ద ఆటో బోల్తా పడడంతో దండే సుబ్బారావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య లక్ష్మీప్రసన్న, కుమారుడు ఉన్నాడు.

కొండ్రముట్ల సచివాలయంలో చోరీ

ఈపూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండ్రముట్ల సచివాలయంరైతు సేవా కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో చోరీ జరిగింది. శనివారం ఉదయంసచివాలయం ఉద్యోగులు కార్యాలయానికి వచ్చే సరికి గది తలుపు తాళం పగలకొట్టి ఉంది. అందులో ఉన్న కంప్యూటర్లు, యూపీఎస్‌లు, బ్యాటరీలు, ప్రింటర్లు, విలువైన కేబుల్స్, ఎలక్ట్రికల్ పరికరాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈ మేరకు సెక్రటరీ ఏఎన్ రత్నం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఎం.ఉమామహేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	114, 122,133
చికెన్ విత్ స్కిన్	216.00
చికెన్ స్కిన్ లెస్	226.00

40,639 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 36,928 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 40,639 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వినుకొండ ఆంజనేయులు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 23,602 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	7500	15600	334	10000	15000
నెంబరు. 5	8200	12500	నెంబరు. 5	12500	15000
273	10000	12000	273	--	--
341	8500	14000	341	9000	14500
4884	9000	12000	4884	11500	14500
సూపర్ 10	9000	10000	సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	7500	17000	తేజ	8000	17000
బ్యాడిగి	8000	15000	బ్యాడిగి	8500	14000
దేవనూరు డీలక్స్	9000	12500	దేవనూరు డీలక్స్	10000	13000
తెల్లకాయలు	4500	11000	తెల్లకాయలు	4800	10500

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్‌ల నిర్వహణలో భాగంగా శనివారం డీ 13 సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఈఈ పీహెచ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. నందివెలుగు రోడ్డు, గాంధీనగర్, ఆర్టీసీ కాలనీ, నవభారత కాలనీ, రాఘవ నగర్, ధనమ్మ హోటల్ సెంటర్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

లాడ్జిలలో పోలీసుల ఆకస్మిక తనిఖీ

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని పలు లాడ్జిల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు అరండల్ పేట, కొత్తపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు లాడ్జిల్లో పోలీసులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. లాడ్జిలకు వచ్చే వారి వివరాలను వాటి యజమానులను అడిగి పోలీసులు తెలుసుకున్నారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా వచ్చినా, తప్పుడు గుర్తింపు కార్డులు చూపించినా, ఎక్కువ రోజులు లాడ్జీల్లో ఉంటున్నా, అటువంటి వారి ఆచూకీ పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలని లాడ్జిల యజమానులను ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి ఆశ్రయం కల్పిస్తే చర్యలు తీసుకుంటామని యజమానులను హెచ్చరించారు.

17న కార్తీక వన సమారాధన

గుంటూరు(విద్య),నవంబరు 15(ఆంధ్రజ్యోతి): ఈనెల 17న బ్రహ్మణ ఉద్యోగ,ఉపాధ్యాయ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధ నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు జే పార్థసారధి, పీ నాగశివన్నారాయణ, బీ మల్లికార్జునశర్మ, జీవీఎల్ నరసింహారావు వెల్లడించారు. స్థానిక ఏటీ అగ్రహారం నాలుగవలైనులోని సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో వన సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వికి ఆహ్వాన పత్రం అందజేశారు. మెడికల్ రీ ఇంబర్స్‌మెంట్ బిల్లులు సకాలంలో మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు పీ గౌరినాథ్, అరుణ్ కుమార్, ఈవీ శ్రీనివాస్, పీ శ్రీరంగసాయి, ఎన్‌వి జగదీష్‌కుమార్ తదితరులు కోరారు.

ఆస్పాజాతీయ ఉపాధ్యక్షుడిగా ముంజంపల్లి శివకుమార్

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఆక్యుపంచర్ సైన్స్ ప్రాక్టీస్ అసోసియేషన్ ఆఫ్ భారత్ (ఆస్పా) జాతీయ వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ ముంజంపల్లి శివకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆస్ప భారత్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మాకాల సత్య నారాయణ నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. సత్యనారాయణ మాట్లాడుతూ ముంజంపల్లి తన వంతు సామాజిక బాధ్యతగా వివిధ రంగాల్లో సేవలందిస్తూ కోవిడ్ సమయంలో ఎంతో మందికి వైద్య సేవలు అందించి వారి ప్రాణాలను నిలబెట్టారన్నారు. ముంజంపల్లి నియామకంపై పలువురు డాక్టర్లు, ఫార్మసిస్టులు, బీసీ, విశ్వ బ్రాహ్మణ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

టీడీపీ హయాంలో గిరిపుత్రుల అభివృద్ధి

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిపుత్రుల అభివృద్ధికి శ్రీకారం చుడుతూ సరైన రహదారి నోచుకోని గ్రామాలకు కచ్చా రోడ్ల స్థానంలో తారు రోడ్ల నిర్మాణానికి పూనుకుందని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారా నాయక్ అన్నారు. మీడియాతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ రెడ్డి గిరిజనుల పట్ల దుర్మార్గంగా వ్యవహరించారని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారా నాయక్ ఆరోపించారు. గిరిపుత్రులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారన్నారు. గిరిజన తండాలలో వైసీపీ హయాంలో రోడ్ల నిర్వహణలో నిర్లక్ష్యంతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. రోడ్లు లేక గిరిజనులు అత్యవసర పరిస్థితుల్లో డోలీలు కట్టుకొని కొండలు, గుట్టలు దాటల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో నిలిచిపోయిన సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు సీఎం చర్యలు తీసుకుంటున్నారన్నారు.

రహదారుల అత్యవసర మరమ్మతులు వేగవంతం చేయాలి

● ఆర్ అండ్ బీ అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశంలో కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రహదారుల అత్యవసర మరమ్మతుల పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి రహదారులు, భవ నాల శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో శుక్రవారం రోడ్ల మరమ్మతులపై ఆర్ అండ్ బీ శాఖ అధి కారులు, పనులు నిర్వహిస్తున్న గుత్తేదారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో రాష్ట్ర, ప్రధాన రహదారుల అత్య వసర మరమ్మతుల కోసం మంజూరు చేసిన పనుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఆర్ అండ్ బీ గుంటూరు, తెనాలి, తాడికొండ సబ్ డివిజన్ పరిధిలోని రాష్ట్ర, ప్రధాన రహదారులలో 257 కిలోమీటర్ల అత్యవసర మరమ్మతుల కోసం రూ. 1336.8 లక్షల అంచనా వ్యయంతో 49 పనులను మంజూరు చేసినట్లు చెప్పారు. వీటిలో ఇప్పటికే 16 పనులు ప్రారంభించారని, వాటిని వేగవంతం చేయాలని అన్నారు. పట్టణాల్లోని ప్రధాన, జాతీయ రహదారులకు అనుసంధానమైన రోడ్ల మరమ్మతులకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేయాలని, జిల్లాలో మంజూరు చేసిన పనులలో 40 శాతం ఈ నెల 30 నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లేకుండా బిల్లులు మంజూరు చేస్తామని గుత్తేదారులకు తెలిపారు. ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాసమూర్తి, ఈఈ విశ్వనాథరెడ్డి, డీఈలు చిన్నయ్య రాజేంద్ర నాయుడు, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

జన జాతీయ గౌరవ దివస్ వేడుకలు

జాతి గౌరవాన్ని, దేశ సంస్కృతీ సాంప్రదాయాల పరిరక్షణలో కీలకపాత్ర పోషి స్తున్న గిరిజన జాతుల ఆత్మ గౌరవాన్ని పరిరక్షించే లక్ష్యంతో ప్రభుత్వం జన జాతీయ గౌరవ దినోత్సవాన్ని నిర్వహిస్తోందని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో జన జాతీయ గౌరవ దివస్ వేడుక జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్రో ద్యమం సమయంలో గిరిజన హక్కుల కోసం బ్రిటిష్ వారితో పోరాటాలు చేశారన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని అన్నారు. జిల్లాలో గిరిజన భవన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటా మన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి ఖాజా వలి, పలువురు గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు మాట్లాడారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మురళీధర్, గిరిజన నాయకుడు కృష్ణానాయక్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరు నెలాఖరుకు లక్ష్యాలు పూర్తి చేయాలి

జిల్లాలో 200 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను డిసెంబరు 31 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవా లని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన కార్యక్రమా లలో 60 శాతం నవంబరు చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సీపీఓ శేషశ్రీ, సాంఘిక సం క్షేమ శాఖ ఉప సంచాలకుడు మధుసూదనరావు, డీఎం హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గా బాయి, ఐసీడీసీ పీడీ ఉమాదేవి, ఉద్యాన శాఖ ఏడీ రవీందర్ బాబు, మత్స్యశాఖ ఏడీ గాలి దేముడు, డీఎస్ఓ కోమలి పద్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఏప్రిల్ 15 వరకు పిల్లలకు స్క్రీనింగ్

గుంటూరు మెడికల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం నుంచి ఏప్రిల్ 15 వరకు పిల్లల్లో ఎదుగుదల లోపాలు గుర్తించేందుకు స్క్రీనింగ్ కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లోని ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌ను ఆమె ప్రారంభించారు. ఆశాలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు పిల్లలకు ఈ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. అనుమానిత కేసులను ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి పంపుతారని, అక్కడ వైద్యాధికారి పరీక్షించి ఎదుగుదల లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి అవసరం మేరకు సత్వర చికిత్స కేంద్రాలకు పంపుతారని వెల్లడించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కే విజయలక్ష్మీ మాట్లాడుతూ చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌తో పాటు దీనికి సమాంతరంగా ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు ఇంటింటి సర్వే నిర్వహించి 18 ఏళ్ల పైబడిన అందరికీ కేన్సర్ స్క్రీనింగ్ జరుపుతారని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రేణుక, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, డెమో జయప్రసాద్, డిప్యూటీ డెమో ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


పైప్ లైన్ లీకేజీలను పరిశీలిస్తున్న మేయర్, కమిషనర్ తదితరులు

పైప్‌లైన్ లీకేజీలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు

● పనులను పరిశీలించిన మేయర్, కమిషనర్

గుంటూరు కార్పొరేషన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో సంజీవయ్యనగర్ రైల్వే గేటు దగ్గర మేజర్ పంపింగ్ లైన్ పై ఏర్పడిన లీకేజీలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మేయర్, కమిషనర్ స్థానిక సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద పైప్ లైన్ లీకేజీలకు జరుగుతున్న మరమ్మతు పనులను శుక్రవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ మరమ్మతు పనులను 36 గంటల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు జరగాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. నగరంలో తక్కెళ్లపాడు పంపింగ్ లైన్ నుండి తాగునీటి సరఫరా జరిగే హెచ్ఎల్ఆర్, గుజ్జనగుండ్ల, స్తంభాలగరువు, వికాస్ నగర్, ఏటీ అగ్రహారం, కోర్ట్ కాంపౌండ్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఏఎంసీ, కేవీపీ కాలనీ రిజర్వాయర్ల పరిధి లోనే తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని, సంగం జాగర్లమూడి నుండి పంపింగ్ జరిగే మిగిలిన ప్రాంతాల్లో యధావిధిగా సరఫరా జరుగుతుందని తెలిపారు. ఈపర్యటనలో ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, డిఈఈలు కళ్యాణరావు, మధుసూదన్, ఏఈ నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులను నేరుగా పరిశీలించిన తర్వాతనే బిల్లుల చెల్లింపు చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. అరండల్‌పేట, ద్వారకానగర్, అన్నపూర్ణ నగర్ తదితర ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు, డ్రెయిన్లను ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు.

రోడ్డుపై ఆక్రమణ తొలగింపునకు సహకరించాలి

స్థానిక లాడ్జి సెంటర్ నుండి కొరిటెపాడు, విద్యానగర్ నుండి గుజ్జనగుండ్ల సెంటర్ వరకు ఉన్న ఫుట్ పాత్‌పై, రోడ్డుపై, డ్రెయిన్‌పై ఆక్రమణలను ఈ నెల 18 నుండి తొలగిస్తామని, ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగించి జీఎంసీకి సహకరించాలని కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

హౌస్ హోల్డ్ జియో ప్యాకింగ్ వేగవంతం చేయాలి

గుంటూరు నగరంలో హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్, ఎన్పీసిఐ సర్వే వేగవంతం చేయాలని, సర్వే కోసం ఇంటికి వచ్చే సచివాలయ కార్యదర్శులకు తగిన సమాచారం ఇచ్చి సహకరించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. నగరంలో వార్డు సచివాలయ కార్యదర్శుల సర్వేలను కమిషనర్ శుక్రవారం బ్రాడీపేట, విద్యానగర్‌లోని పలు ప్రాంతాల్లో పరిశీలించారు.

ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి: ఎమ్మెల్యే నసీర్


పైపులైన్ మరమ్మతు పనులపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించి వాటిని సత్వరమే పరిష్కరించేలా పనిచేయాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. స్థానిక నెహ్రూ నగర్‌లో డ్యామేజ్ అయిన తాగునీటి సరఫరా పైప్ లైన్ మరమ్మతు పనులను శుక్రవారం ఆయన పర్యవేక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పైప్ లైన్ దెబ్బతినడంతో గుంటూరు నగరంలో చాలాప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగి 15 రోజులుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల సమస్య తన దృష్టికి రాగానే అధికారులతో సమీక్షించి పైప్‌లైన్ పునః ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయమని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. రూ. 8లక్షల అంచనాతో ప్రణా ళికను అధికారులు సిద్ధం చేయడంతో, తక్షణమే పనులు ప్రారంభించి రెండు రోజుల్లో పూర్తిచేసి నీటి సరఫరా అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో గుడిపల్లి వాణి, శంకర్, నవీన్, అరుసుమల్లి శ్రీనివాసరావు, హస్సేన్, గొడుగు శంకర్ పాల్గొన్నారు.

ప్రాణాలు తీస్తున్న బైక్ రేసర్లను కోర్టులో హాజరుపరచరే?

● ట్రాఫిక్ పోలీసుల అలసత్వంపై టీడీపీ నేత కనపర్తి అసహనం


ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీటెక్ విద్యార్థి పవన్‌ను పరామర్శిస్తున్న కనపర్తి

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : నగరంలో బైక్ రేస్‌లతో ప్రజల ప్రాణాలు తీస్తున్న రేసర్లను అరెస్ట్ చేసి కోర్టులో ఎందుకు హాజరుపరచడంలేదని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ట్రాఫిక్ పోలీసులను ప్రశ్నించారు. ఈ నెల 9న జరిగిన రేసింగ్ బైక్ ప్రమాదంలో బీటెక్ విద్యార్థి పవన్, మరో విద్యార్థితో పాటు గర్భిణి, ఆమె కుమార్తె గాయపడిన ఘటనపై కనపర్తి సీరి యస్‌గా స్పందించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పవన్‌ను ఆయన శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఆకతాయి యువ కుల బైక్ రేసింగ్ పై ఉక్కుపాదం మోపాలని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే గల్లా మాధవి పదే పదే జిల్లా పోలీసు అధికారులకు చెబుతున్నా క్రింది స్థాయి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. రేసర్ ఖలీఫాను పోలీస్‌స్టేషన్‌కి తీసుకెళ్లిన తర్వాత కూడా అతను బాధితులను బెదిరిస్తుంటే పోలీసులు అతనికి వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. మరో ఇద్దరు రేసర్లు పారిపోగా వారి వివరాలు సేకరించి వారి బైకులను సీజ్ చేసి వారిని అరెస్టు చేయకపోవటం పోలీసు అధికారుల నిర్లక్ష్య వైఖరికి పరాకాష్టని మండిపడ్డారు. రేసర్ ఖలీఫాని కోర్టులో హాజరు పరచకుండా స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపటంలోని ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ ఘటనలో ముగ్గురు రేసర్‌లను గుర్తించి వారం దరిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నేడు 'డయల్ యువర్ ఆర్టీసీ డీఎం'

గుంటూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): డిపో పరిధిలోని సమస్యలు, సూచనలు, సలహాల కోసం శనివారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు 'డయల్ యువర్ ఆర్టీసీ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుంటూరు-1 డిపో మేనేజర్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోని అమరావతి, క్రోసూరు, తుళ్ళూరు, పర్చూరు రూట్‌లలోని బస్సుల వేళల్లో మార్పులు, సిబ్బంది ప్రవర్తనలపై సలహాలు, సూచనలు, ఫిర్యాదు చేయవచ్చని, 9959225420 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

17న సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు

గుంటూరు(తూర్పు), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): స్థానిక గోరంట్ల, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన సొసైటీ ప్రాంగణంలో ఈ నెల 17వ తేదిన భారీ సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కంచర్ల ఆంజనేయులు తెలిపారు. ఆలయ ఆవరణలో వ్రతాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రముఖ అన్నవరం దేవస్థాన పండితుల ఆధ్వర్యంలో ఈ వ్రతం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యర్రంశెట్టి వేణుగోపాల్, ఆళ్ల శివారెడ్డి, గజవల్లి శివన్నారాయణ, ఆలయ అర్చకులు విష్ణువర్ధన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిందితుడితో రాజీ చేసుకోమనడంపై దర్యాప్తు చేయిస్తాం

● 'ఆంధ్రజ్యోతి' కథనంపై స్పందించిన ట్రాఫిక్ డీఎస్పీ రమేష్

● బాధితులు కోరితే మరో ఎఫ్ఐఆర్ రాస్తాం: ట్రాఫిక్ డీఎస్పీ రమేష్‌బాబు

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : 'నిందితుడితో రాజీ చేసుకోమంటున్న పోలీసులు' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో శుక్రవారం ప్రచురితమైన కథనంపై ట్రాఫిక్ డీఎస్పీ రమేష్‌బాబు స్పందించారు. ఈ నెల 9న రాత్రి జరిగిన బైక్ రేసింగ్ ప్రమాదం ఘటనలో నిందితుడితో రాజీ చేసుకోవాలని పోలీసులు చెబుతున్నారని బాధిత విద్యార్థి పవన్ తండ్రి చేసిన ఆరోపణలపై రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ కేసులో రాజీపడమని బాధితులను గాని, నిందితునికి గాని పోలీసులు చెప్పారనే విషయం తమ దృష్టికి వస్తే విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఒక కేసు నమోదై విచారణ దశలో ఉండగా రాజీ పడేందుకు అవకాశమే లేదని చెప్పారు. హాస్పిటల్ ఇంటిమేషన్ ద్వారా రికార్డు చేసిన స్టేట్మెంట్‌కు సంబంధించి ఎటువంటి కేసు నమోదు చేయ కుండా నిందితునికి పోలీసు వారు సహకరిస్తున్నామనేది అవాస్తవమన్నారు. ఏదైనా ఒకచోట సంఘటన జరిగినప్పుడు ఎంత మంది బాధితులు ఉన్నప్పటికీ ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయడం సహజమని, కానీ బాధితులు ఎవరైనా తమకు వేరొక ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇవ్వాలని కోరితే వారికి తప్పనిసరిగా వేరొక ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఘటనలో గాయపడిన బాధితుడు పవన్ కోరినట్లయితే వేరొక ఎఫ్ఐఆర్ ఇవ్వడానికి పోలీసు వారు సిద్ధంగా ఉన్నారన్నారు. సదరు కేసులో ఇప్పటివరకు నిందితునికి బెయిల్ ఇవ్వ లేదన్నారు. నిందితుడి వాహనాన్ని దర్యాప్తులో భాగంగా ఎంవిఐ వద్దకు పంపించామన్నారు. ఈ కేసులో పశ్చిమ ట్రాఫిక్ సీఐ సింగయ్య పర్యవేక్షణలో ఇప్పటి వరకు ఎస్ఐ శ్రీహరి కొందరు సాక్షులను విచారణ చేసి, కొన్ని సీసీటీవీ ఫుటేజ్ లను సేకరించి, మరికొన్ని సీసీ ఫుటేజ్ లు తెచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. నిందితుని యొక్క వాహనాన్ని దర్యాప్తులో భాగంగా ఎంవిఐ వద్దకు పంపించా మన్నారు. రోడ్లు, భవనాల శాఖ వారిని సంప్రదించి, గుజ్జనగుండ్ల నుండి కొరిటెపాడు, కొరిటెపాడు నుంచి గుజనగుండ్ల వెళ్లే మార్గంలో 9 ప్రదేశాలను ఎంపిక చేసి అక్కడ స్పీడ్ బ్రేకర్లను నిర్మించాలని సిఫారసు చేసినట్లు చెప్పారు.

రేపు నరసాపురంలో విద్యార్థులకు రూ. 10 లక్షల ఉపకార వేతనాల పంపిణీ


తులసీ సీడ్స్ ఎండీ తులసీ యోగీష్ చంద్ర

గుంటూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): 'కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్ - గుంటూరు', 'రాయల్ క్లబ్ - నరసాపురం" వారి సంయుక్త ఆధ్వర్యంలో చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 200 మంది పేద విద్యార్థులకు రూ. 10 లక్షల ఉప కార వేతనాలను ఈ నెల 17న నరసాపురంలోని గన్నాబత్తుల పెద్దతాత తులసమ్మ తెలగా కళ్యాణ మండపంలో పంపిణీ చేయనున్నారు. ఇందులో రూ. 2 లక్షలు తులసీ సీడ్స్ వారి కృష్ణదేవ రాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలెజ్డ్ ద్వారా ఉపకార వేతనాలుగా అందించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తులసీ గ్రూపు సంస్థల చైర్మన్ తులసీ రామచంద్రప్రభు హాజరై విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేయనున్నట్లు తులసీ గ్రూప్ మేనేజింగ్ డైరక్టర్ తులసీ యోగీష్ చంద్ర తెలిపారు.

11న విజ్ఞాన్ వర్సిటీలో అంతర్జాతీయ సదస్సు


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఆచార్య నాగభూషణ్ తదితరులు

గుంటూరు(విద్య),నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో డిసెంబరు 11 నుంచి మూడురోజుల పాటు అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు వీసీ ఆచార్య పీ నాగభూషణ్ వెల్లడించారు. ఈమేరకు శుక్రవారం పోస్టర్స్ ఆవిష్కరించారు. వర్సిటీలోని విభాగా ఆధ్వర్యంలో 'ఇండో ఫ్రెంచ్ ఇంటర్నేషనల్ సెమినార్ ఆన్ ఎక్స్‌ప్లోరింగ్ కాంటెంపరరీ విస్తాన్ ఇన్ అప్లైయిడ్(ఆర్గానో) కాటలిసిస్ ఫర్ ఫార్మా ఇండస్ట్రీ ఫర్ సస్టేయినింగ్ ఫ్యూచర్ అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు ఫ్రాన్స్ లోని యూనివర్శిటీల నుంచి, దేశంలోని ఐఐటీల నుంచి ప్రొఫెసర్లు, ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు.

మాదక ద్రవ్యాలపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలి

గుంటూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మాదక ద్రవ్యాలపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలని యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి మమతా నాగిరెడ్డి తెలిపారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కట్టా జవహర్‌బాబు ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ భవన్‌లో శుక్రవారం యూత్ కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'శక్తి అభియాన్' అనే కార్యక్రమం ద్వారా మహిళలకు రాజకీయ అవకాశాలు, మహిళల నాయకత్వాన్ని పెంపొందించే విధంగా ఉంటుందని అన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు రామారావు, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చిలకా విజయకుమార్, జిల్లా కార్యదర్శి సునీల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల ప్రసాద్, పవన్, శ్రీకాంత్, సందీప్, జిల్లా కమిటీ నాయకులు నీలం జయరాం, జగదీష్, సాయిరాం, శివ, కృష్ణ, మహబూబా అలీ, మహమూద్, లియాఖత్ అలీ, రహీం, సూర్య, హేమంత్ , హరిత్, సల్మాన్, మనీ, హేమంత్, మహేష్, జాషువా తదితరులు పాల్గొన్నారు.


సంపత్‌నగర్‌లో జ్వాలా తోరణానికి హాజరైన భక్తులు


అరండల్ పేట శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి

గుంటూరు(తూర్పు), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని పలు ఆలయాల్లో స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు జరిగాయి. రవీంద్రనగర్, కొత్తపేట, అరండల్‌పేట, బ్రాడీపేట, ఆర్ అగ్రహారం, పాతగుంటూరు, బృందావన్‌గార్డెన్స్ ఆలయాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామివారికి ఉదయమంతా ఉపవాస దీక్షలు చేసిన భక్తులు, సాయంత్రం దేవాలయాల్లో జరిగిన ప్రత్యేక పూజ లలో పాల్గొన్నారు. బృందావన్‌గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భారతీ ధారిక్మక విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతుల ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. శివాలయాల్లో ప్రమిదలతో దీపారాధనలు నిర్వహించారు. పలు ఆలయాల్లో జ్వాలా తోరణం, స్వామివారి నామం, శంకం, చక్రాలను దీపాలతో అలంకరించారు. పూజలలో మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమాల్ని ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.


బృందావన్‌గార్డెన్స్‌లోని వేంకటేశ్వర ఆలయంలో శంకు, నామం, చక్రాలను దీపాలతో అలంకరించిన భక్తులు


వల్లూరువారి తోటలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో శివుని ఆకారంలో దీపాలు వెలిగించిన భక్తులు


రవీంద్ర నగర్‌లోని శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఆటోనగర్

ఇచ్చట అన్నీ దొరుకును..!

ఆటో పాడైపోయిందా.. విడి భాగాలు కావాలా? అయితే ఆటోనగర్ వెళ్లాల్సిందే! కారు.. జీపు.. లారీ.. కంటెయినర్.. ఇలా ఏది కావాలన్నా కేరాఫ్ అడ్రస్ గుంటూరు ఆటోనగర్! మారుతీ కారు మొదలు.. అతి ఖరీదైన ఇన్నోవా, స్కార్పియో, మహీంద్ర అది ఏ కారైనా.. ఏ బ్రాండైనా.. దానికి సంబంధించిన స్పేర్ పార్టులు కావాలా? అయితే ఆటోనగర్‌కు వెళ్లాల్సిందే! - అంతలా గుంటూరు ఆటోనగర్ తన ఖ్యాతిని, బ్రాండ్ ఇమేజీని పెంచుకుంది. గుంటూరు ఆటోనగర్లో స్పేర్ పార్టులు దొరకలేదా? ఇక రాష్ట్రంలో మరెక్కడా అవి దొరకకపోవచ్చు! అన్నంతగా విస్తరించింది. ఐదు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానంలో గుంటూరు ఆటోనగర్ దినదిన ప్రవర్థమానంగా ఎదిగి, గుంటూరుజిల్లాకే తలమానికంగా నిలిచింది. ఎప్పటికప్పుడు కొత్త ట్రెండ్లను ఒడిసి పట్టుకుంటూ, నవ్యత్వాన్ని సొంతం చేసుకుంటూ తన బ్రాండ్ ఇమేజిని అంతకంతకూ విస్తరించుకుంటూ ముందుకు సాగుతోంది గుంటూరు ఆటోనగర్. తాజా పరిస్థితుల నేపథ్యంలో కేవలం ఆటో మొబైల్ సేవలకే పరిమితం కాకుండా విభిన్న రంగాల్లో దూసుకు పోతోంది. వేల కోట్ల టర్నోవర్‌తో జిల్లాలోని వేలాది మందికి ఆటోమొబైల్ టెక్నీషియన్లు, మెకానిక్‌లకు జీవనోపాధిని అందిస్తోంది.

- అతిపెద్ద ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్ మార్కెట్
- ఆటో మొదలు లారీల వరకూ.. ఏ విడిభాగాలైనా ఇక్కడే..
- లారీలు, ట్యాంకర్లను సైతం తుక్కు చేసే సామర్థ్యం
- వేల కోట్ల టర్నోవర్.. వేలాదిమందికి ఉపాధిగా ఆటోనగర్





గుంటూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): గుంటూరు ఆటోనగర్ గురించి చెప్పాలంటే ముందుగా గుంటూరు మాయా బజార్ గురించి చెప్పాలి. ఎప్పుడో వంద ఏళ్ల క్రితం ఒక పదిమంది మోటార్ మెకానిక్కుల సమష్టి ఆలోచనతో పురుడుపోసుకున్న గుంటూరు మాయాబజార్ కాల క్రమంలో విస్తరించి పెద్దదయింది. పాత బస్టాండు సెంటర్లో నగరానికి నడిబొడ్డున వుండడంతో విస్తరించే వీలు లేకపోవడంతో అది నగర శివారుల్లో మరో విభాగంలో కార్యకలాపాలు మొదలు పెట్టింది. 1975లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మాయాబజార్‌కు ప్రత్యామ్నాయంగా 'ది ఇందిరా కో ఆపరేటివ్ ఆటోనగర్ లిమిటెడ్'ను ఏర్పాటుచేశారు. మాయాబజార్లోని వ్యాపారులు, మెకానిక్కులు, కార్మికులకు ఆటోనగర్లో ఉపాధిని కల్పించింది. దీంతో మాయాబజార్ ద్విచక్ర వాహనాలకు పరిమితమవగా ఆటోలు, కార్లు, లారీలకు సంబంధించిన కార్ఖానాలన్నీ ఆటోనగర్‌కు తరలి వెళ్లాయి. సువిశాల ప్రాంతం కావడంతో అక్కడ ఆటోనగర్ విస్తరణకు అవకాశాలు మెండుగా లభించాయి. అంతే అద్భుతమైన ఆటోమొబైల్ ప్రపంచం అక్కడ ఆవిష్కృతమయింది.



ఆటోనగర్‌లో వాహనాల మరమ్మతు షాపు ల్లోని దృశ్యాలు

విడిభాగాల కాణాచి..

ఆటో మొదలు.. ఆడి కారు వరకూ, సాధారణ లారీ మొదలు భారీ కంటెయినర్ వరకూ ఏ వాహనానికి సంబంధించిన స్పేర్ పార్టులు కావాలన్నా ఆటోనగర్లో లభిస్తున్నాయి. తొలి రోజుల్లో చిన్న, చిన్న స్థానిక వాహనాలకు సంబంధించిన విడిభాగాలకే పరిమితమైన ఆటోనగర్ అనతికాలంలోనే భారీగా విస్తరించింది. ఇక్కడున్న కార్ఖానాల యజమానులు తమ వ్యాపారాన్ని ఇతర రాష్ట్రాలకు విస్తరించారు. గుజరాత్, ఢిల్లీ, ఒడిషా, తమిళనాడు ప్రాంతాలకు వెళ్లి అక్కడ పాత వాహనాలను కొని వాటిని స్క్రాప్‌గా మార్చే ప్రక్రియను ప్రారంభించారు. దీంతో అన్ని బ్రాండ్ల వాహనాల స్పేర్ పార్టులు గుంటూరులో అందుబాటులోకి వచ్చాయి. ఆటోనగర్లో ప్రస్తుతం 100కు పైగా కార్లను తుక్కుగా మార్చే కార్ఖానాలు ఉన్నాయి. అక్కడ మారుతి 100 మొదలు తాజాగా అందుబాటులోకి వచ్చిన వాహనాల విడిభాగాలు అన్నీ అందుబాటులో వుంటున్నాయి. స్విఫ్ట్, స్విఫ్ట్ డిజైర్, పార్చ్యూనర్, బొలేరో, ఇన్నోవా, మహీంద్ర, ఎక్స్‌యూవీ, స్కార్పియో, గ్జైలో సహా ఎన్నో రకాల కార్లకు సంబంధించిన సస్పెన్షన్స్, ఇంజన్, డోమ్‌లు, చక్రాలు, టైర్లు, హెడ్‌లైట్లు, సహా అన్నీ ఇక్కడ లభిస్తున్నాయి. ఆటోనగర్ విస్తరణను ఆఖరికి రైల్వే ట్రాక్ కూడా ఆపలేక పోయింది. ఆటోనగర్లో చోటు సరిపోక రైల్వే ట్రాక్ అవతలి ప్రాంతాన్ని కూడా డంపింగ్ కోసం వినియోగించుకుంటున్నారు. ఆటోనగర్లో 50కి పైగా లారీ కార్ఖానాలు వున్నాయి. లారీలకు సంబంధించిన అన్ని బ్రాండ్ల స్పేర్‌పార్టులు ఇక్కడ అందుబాటులో వున్నాయని నిర్వాహకులు చెబుతున్నారు. కాగా ఇక్కడ ప్రతి రోజూ పదుల సంఖ్యలో కాలం తీరిన లారీలు, ప్రమాదాలకు గురైన కార్లను తుక్కు కింద మార్చి ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటారు. దీంతోపాటు ఆటోలు, కార్లు, లారీలు, ట్యాంకర్లకు కావాల్సిన ఆకృతులను బట్టి వాటికి బాడీ బిల్డింగ్ కూడా చేస్తున్నారు. కరోనా అనంతరకాలంలో ఆయిల్ ధరలు పెరగడంతో లారీల యజమానులు మరమ్మతులు చేయించడం, కొత్త లారీలు కొనడం మానేశారు. దీంతో బాడీ బిల్డింగ్ పనులు తగ్గి వర్కర్లు దెబ్బతింటున్నారు.

ఆటోనగర్.. స్వరూపం..

1975లో గుంటూరు ఆటోనగర్ పురుడుపోసుకుంది. అప్పట్లో గుంటూరునగరానికి శివారున వున్న గుంటూరు- పెదకాకాని రోడ్డులో వున్న ఖాళీ స్థలాన్ని ఆటోనగర్‌కు కేటాయించారు. గుంటూరు ఆటో నగర్ 283 ఎకరాల్లో విస్తరించి ఉంది. అందులో 2,416 ప్లాట్లు వున్నాయి. వాటిలో 1,923 ప్లాట్లలో కార్యకలాపాలు జరుగుతున్నాయి. తొలుత ఆటోమొబైల్ రంగానికే పరిమితమైన ఆటోనగర్ ఆ తరువాత తన పరిధిని విస్తరించింది. ఎలక్ట్రానిక్స్‌తో పాటు ప్లాస్టిక్ పరిశ్రమల వైపు అడుగులు వేసింది. అంతటితో ఆగకుండా ఇతర రంగాలకు కూడా విస్తరించింది. కార్పెంటరీ రంగంతోపాటు, పరుపుల తయారి రంగానికి కూడా అవకాశం కల్పించింది. వాటితో పాటు ఆటోమొబైల్ షోరూమ్‌లు ఇటీవలి కాలంలో భారీగా ఏర్పాటు చేశారు. ఈ మొత్తం కలుపుకుంటే ప్రతి ఏటా 2వేల కోట్ల రూపాయలకు పైగా టర్నోవర్ జరుగుతున్నట్లు అంచనా! కాగా ఆటోనగర్లో 10వేల మందికి పైగా టెక్నీషియలన్లు, మెకానిక్కులు ఉపాధి పొందుతున్నారు. వారితోపాటు అనేక మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆటోనగర్ ఉపాధి కల్పిస్తోంది.

లారీ బాడీ బిల్డింగ్ చేస్తాం: షేక్ బాజీ : బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు



అన్ని రకాల లారీలకు బాడీ బిల్డింగ్ చేస్తాం. 2020కి ముందు వున్న లారీలకు బాడీ బిల్డింగ్ చేస్తాం. ప్రమాదంలో దెబ్బతిన్న లారీలు, వెల్డరు, కార్పెంటర్, టింకర్, పెయింటర్లుగా పనిచేస్తున్నారు. కరోనా తరువాత పనులు కోల్పోయి చాలా మంది బయటకు వెళ్లిపోవాల్సి వచ్చింది. ఆయిల్ రేట్లు పెరగడంతో కొత్త లారీలు కొనే పరిస్థితి లేదు. అందువల్ల ఇటీవల పనులు తగ్గుతున్నాయి.

అన్ని రకాల కార్ల భాగాలు లభిస్తాయి

ఖలీల్ ఖాన్, ఓల్డ్ మోటార్ పార్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్



ఆటోనగర్లో అన్ని రకాల కార్లకు సంబంధించిన స్పేర్ పార్టులు దొరుకుతాయి. పాత తరం మారుతి కారు మొదలు ఇటీవల ఎక్కువగా వినియోగించే ఎన్నో రకాల కార్ల స్పేర్ పార్టులు ఇక్కడ లభిస్తున్నాయి. స్విఫ్ట్, స్విఫ్ట్ డిజైర్, పార్చ్యూనర్, బొలేరో, ఇన్నోవా, మహీంద్ర, ఎక్స్‌యూవీ, స్కార్పియో, గ్జైలో వంటివి పేరుకు కొన్ని మాత్రమే. ఇంకా ఎన్నో రకాల కార్ల విడిభాగాలు అందుబాటులో ఉంటాయి.



కార్మికుల కునుకు పాట్లు



ప్రపంచాన్ని అలవోకగా జయించిన అలెగ్జాండర్ సైతం చిన్న దోమ చేతిలో పడి ఘోరంగా దెబ్బ తిన్నాడు.అందుకే పాము కాటుకన్నా దోమ కాటు మిన్న అంటారు.మరి గుంటూరు బస్టాండ్ లో పగలు, రేయి అన్న తేడా లేకుండా దోమలు విజృంభిస్తూనే ఉంటాయి. వాటి భారి నుంచి తప్పించు కునేందుకు రాత్రి వేళ డ్యూటీలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ లు ఇలా బస్సులపైనే దోమ తెరలు వేసుకొని నిద్రపోతున్నారు. ఊరంతా హాయిగా నిద్రపోతున్న ఆర్టీసీ కార్మికులకు కునికి పాటు కోసం ఎన్ని అవస్థలో. గురువారం అర్ధరాత్రి గుంటూరు ఆర్టీసీ బస్టాండ్‌లో కనిపించిన దృశ్యాలు.

- (ఆంధ్రజ్యోతి, గుంటూరు)

నిరుపయోగంగా జగనన్న ఇంటిస్థలాలు

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



అర్జీల రాసే కార్యక్రమంలో పాల్గొన్న కే రామకృష్ణ, ముప్పాళ్ల తదితరులు

గుంటూరు(తూర్పు), నవంబరు 15 (ఆంధ్ర జ్యోతి): ప్రభుత్వం ఇచ్చే సెంటు స్థలం పేదల నివాసానికి ఏ మాత్రం సరిపోదని సీపీఐ ఆనాడే వైసీపీ ప్రభుత్వానికి చెప్పినా ఖాతరు చేయకుండా మొండిగా ముందుకెళ్లింది. దీంతో పేదల ఇంటి కల నెరవేరలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా స్థలం, ఇంటి నిర్మాణం చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని గుంటూరు నగర సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అర్జీలు రాసే కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. వేల కోట్లు ఖర్చు పెట్టి 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినా ఆ స్థలాలపై లబ్ధిదారులు సుముఖత చూపలేదన్నారు. పైగా ఇచ్చే రూ.1,80,000తో పునాదులు కూడా పూర్తిచేయలేమని పేదలెవ్వరూ ముందుకు రాలేదన్నారు. దీంతో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు నిరుపయోగంగా మారిపోయాయని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పట్టణ ప్రాంతాల్లో రెండు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 4 లక్షలు ఇస్తానని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని గుర్తుచేస్తూ అర్జీలు రాసే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పెరిగిన ఖర్చులు నేపథ్యంలో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు పెంచాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన లేఅవుట్‌లను మార్పు చేసి గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలాలు ఇవ్వాలన్నారు. దీనిపై ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రిని కలవనున్నట్లు చెప్పారు. పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 18న సచివాలయాల అధికారులకు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నైలో 17న దక్షిణ భారత న్యాయవాదుల సదస్సు

విజయవాడ లీగల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది జూలై ఒకటవ తేదీ నుంచి అమలులోకి తెచ్చిన నూతన క్రిమినల్ చట్టాల అమలును నిలిపి వేయాలని కోరుతూ నవంబరు 17న చెన్నై నగరం, తెనియంపేట్‌లోని కామరాజర్ హాలులో తమిళనాడు, దక్షిణ భారత న్యాయవాదుల సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్, అడ్వకేట్స్ జేఏసీ నేతలు వై.కోటేశ్వరరావు, నల్లూరి మాధవరావులు శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలులోకి తెచ్చిన 'భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్షా అధినియం' చట్టాలు ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించే విధంగా వున్నాయని వారు తెలిపారు. న్యాయవ్యవస్థలో పోలీసు యంత్రాంగానికి యథేచ్ఛగా అధికారా లను కల్పిస్తూ, న్యాయవ్యవస్థకు వున్న అధికారా లను కుదిస్తూ, న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఈ చట్టాల అమలు ప్రజలకు నష్టదాయకం అని దేశవ్యాప్తం గా న్యాయవాదులు ఉద్యమం చేస్తున్నారని తెలిపారు. ఉద్యమ కార్యాచరణను రూపొందిం చుటకు, వెంటనే నూతన క్రిమినల్ చట్టాల అమలును నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ నుంచి న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిం దిగా విజ్ఞప్తి చేశారు.

దేశం నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులతో ప్రపంచ తెలుగు బాలల పండుగ వీవీఐటీ బాలోత్సవ్ 2024 వేడుకలు వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజిలో వైభవంగా కొనసాగుతున్నాయి . పోటోపోటీగా చిన్నారుల ప్రదర్శన ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. తొలి రోజు శుక్రవారం 23 అంశాలలో 9 విభాగాలలో 30 వేదికలపై చిన్నారుల కనువిందైన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తొలిరోజు పోటీలలో 330 పాఠశాలలు నుండి 4000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నారులు వారిని తోడ్కొని వచ్చిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో వీవీఐటీ బాలోత్సవ్ ప్రాంగణంలో సందడి నెలకొంది.

భళా..బాలోత్సవ్



విద్యార్థిని జానపద కళా ప్రదర్శన

- నేత్రానందంగా వీవీఐటీ కళాశాల ప్రాంగణం
- పోటా పోటీగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు
- అబ్బుర పరుస్తున్న నాటికలు.

పెదకాకాని, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): భళా ... బాలోత్సవం అన్నట్లుగా ఉంది వీవీఐటీ ప్రాంగణం. నంబూరు వీవీఐటీ కళాశాలలో తొలిరోజు శుక్రవారం బాలోత్సవ్ వేడుకలు అత్యంత నేత్రానందంగా ప్రారంభమయ్యాయి. చిన్నారుల పోటాపోటీ ప్రదర్శనలు సందర్శకులను అబ్బురపరుస్తున్నా. రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన వేలాదిమంది విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, సందర్శకులతో వీవీఐటీ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అతిథిగా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ అద్భుత ప్రతిభా పాటవాలను విద్యార్థులు బాలోత్సవ్‌లో ప్రదర్శిస్తున్నారని, 60 కళలను ప్రోత్సహించే విధంగా బాలోత్సవ్ నిర్వహించడం మంచి పరిణామం అని అన్నారు. జీవితం అంటే కేవలం డాక్టర్లు, ఇంజనీర్లు మాత్రమే కాదని కష్టపడి మనకి ఉన్న ప్రతిభతో ముందుకు వెళ్లడం ద్వారా చిత్రగారిలా సింగర్, అబ్దుల్ కలాం, నారా చంద్రబాబులా నాయకులుగా ఎదగగలరని అన్నారు. మనలో ఉన్న ప్రతిభ మనకి తెలుస్తుం దని వాటిపై దృష్టి సారించండి అని బాలలకు హితవు పలికారు. తల్లిదండ్రులు విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు.

జానపదనృత్యం, ఏకపాత్రాభినయం, సాంప్రదాయ నృత్యం, సాంప్రదాయ వస్త్రధారణ వంటి విభాగాలు తొలిరోజు వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా మిగిలాయి. అత్యధికంగా చిత్రలేఖనం, శాస్త్రీయ నృత్యం విభాగంలో 1800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు వక్తృత్వం, తెలుగులోనే మాట్లాడదం, తెలుగు పద్యం, వంటి విభాగాలు విద్యార్థిని విద్యార్థులలో తెలుగుపై వున్న మక్కువను తెలియచేసాయి.

బాలోత్సవ్ ప్రాంగణం సంద గల్లా జయదేవ్ కుమారుడు గల్లా అశోక్ హీరోగా నటించిన దేవకీ నందన వాసుదేవ ఈనెల 22న విడుదల కానున్న నేపథ్యంలో హీరో, హీరోయిన్ మానస చిన్నారులతో సందడి చేసారు. నంది అవార్డ్ దక్కించుకున్న కపిరాజు నాటకాన్ని ప్రదర్శించారు.



విద్యార్థిని నృత్య ప్రదర్శన



చిన్నారికి భోజనం తినిపిస్తున్న తల్లి..







నంబూరు వీవీఐటీ కళాశాలలో జరుగుతున్న బాలోత్సవంలో చిన్నారుల ప్రదర్శనలు



చిన్నారికి భోజనం తినిపిస్తున్న తండ్రి

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

448 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల (ఆంధ్రజ్యోతి), నవంబరు 15: స్థానిక పసుపుమార్కెట్‌యార్డులో శుక్రవారం జరిగిన వేలంలో 448 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు, కాయ ఒకేధరలు పలికాయి. క్వింటాల్‌కు కనిష్ట ధర రూ.11,265 గరిష్ట ధర రూ. 11,265, మోడల్‌ధర రూ. 11,265 పలికాయి.

పశ్చిమడెల్టాకాల్వకు

3800 క్యూసెక్కులు

దుగ్గిరాల (ఆంధ్రజ్యోతి), నవంబరు 15: విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమ డెల్టాకాల్వకు 3800 క్యూసెక్కుల సాగునీటిని శుక్రవారం విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. బ్యారేజీవద్ద 12.0 అడుగుల నీటిమట్టం ఉంది. కాగా దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్‌ఛానల్‌కు 172 క్యూసెక్కులు, రేపల్లెకాల్వకు 738, తూర్పు కాల్వకు 140, పశ్చిమకాల్వకు 90,నిజాంపట్నం కాల్వకు 137, కొమ్మమూరు కాల్వకు 2180 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

ఘనంగా పడిపూజ

వట్టిచెరుకూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముట్లూరు గ్రామంలోని బొడ్డు రాయి సెంటర్‌లో విష్ణు ఆలయం వద్ద శుక్రవారం రాత్రి ముట్లూరు - 1 గ్రామ ఎంపీటీసీ గోగినేని కళ్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలోఅయ్యప్ప స్వామి పడి పూజా మహోత్సవం ఘనంగా జరిగింది. చేకూరు గురుస్వామి, గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 18 కలిశాలు, మండపాలతో 18 అభిషేకాలు భారీ ఎత్తున నిర్వహించారు. గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమ గుండ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

18 నుంచి పారిశుధ్య కార్మికుల సమ్మె

మంగళగిరి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి ఆటోనగర్‌లోని ఐలా ఆధ్వర్యంలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో ఈ నెల 18వ తేదీ నుంచి సమ్మెలోకి వెళుతున్నట్టు సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఏపీఐఐసీ గేటు వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. బాలాజీ మాట్లాడుతూ గత ఆరు మాసాలుగా జీతాలు చెల్లించకపోవడంతో కార్మికులు సమ్మెలోకి వెళ్లవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. కేవలం రూ.10,500 మాత్రమే జీతం ఇస్తున్నారని, అది కూడా సక్రమంగా చెల్లించ కుండా కార్మికులను ఇబ్బందులు పెడుతున్నార న్నారు. ఆటోనగర్‌లోని దుకాణాల యజమానులు సమ్మెకు సహకరించాలని కోరారు.

పేదలను ఆదుకోవాలి

మంగళగిరి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సొంత ఇల్లు లేని నిరుపేదలను ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు జెల్లి విల్సన్ డిమాండ్ చేశారు. మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో శుక్రవారం ప్రజల నుంచి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా విల్సన్ మాట్లాడుతూ నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వా లన్నారు. ఈనెల 18న అన్ని గ్రామ, వార్డు సచివాల యాల వద్ద పేదలకు ఇళ్ల స్థలాల మంజూరు కోసం వ్యక్తి గత అర్జీలు ఇచ్చి ఆందోళన చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, పంతగాని మరియదాసు, గజవల్లి వెంకటకృష్ణ, గవహర్ జానీ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా

కార్తీక పౌర్ణమి వేడుకలు

పెదనందిపాడు,నవంబరు,15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో గురువారం కార్తీక పౌర్ణమి వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణాలు కార్తీక దీపాల కాంతులతో దేదీప్యమానంగా దర్శనమిచ్చాయి. మహిళలు అధిక సంఖ్యలో శైవక్షేత్రాలకు వెళ్ళి దీపాలు వెలిగించి, ప్రత్యేక పూజలు చేశారు. దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. స్వామి వార్లను అర్చకులు విశేషంగా అలంకరించారు. స్థానిక సాయిమందిర్ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవాన్ని అర్చకులు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు.

వట్టిచెరుకూరు, (ఆంధ్రజ్యోతి) : కార్తీక పౌర్ణమి సందర్భంగా వైష్ణవ ఆలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి ఆలయాల్లో మహిళలు భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉండి దీపారాధనలు చేశారు. అఖండ దీపారాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

17న వైద్యశిబిరం

దుగ్గిరాల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఈనెల 17న దుగ్గిరాల జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మానవసేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు వంగర సురేష్‌కుమార్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ పదిమంది వైద్యులు పాల్గొననున్న వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధుమేహం, గుండెజబ్బులు, కీళ్లనొప్పుల ప్రత్యేక వైద్యులు రోగులను పరీక్షించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించనున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక శోభ

కాకుమాను, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా శైవక్షేత్రాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. శుక్రవారం వేకువ జాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని కొమ్మూరులో అతి పురాతన, పురాణ ప్రసిద్ధి చెందిన అగస్త్యేశ్వరస్వామి ఆలయం, కాకుమానులో గంగా పార్వతి సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయం, రేటూరులో అమరామృత లింగేశ్వరస్వామి ఆలయం, రామలింగేశ్వర స్వామి ఆలయం, తదితర దేవాలయాల వద్ద భక్తులు దీపోత్సవం నిర్వహించారు. దీపాల వెలుగులో ఆలయాలు శోభాయామానంగా తయారయ్యాయి.

గండబేరుండ జ్వాలా దీపోత్సవం





మంగళాద్రి పర్వత శిఖరాన గండ దీపంలో నూనె వడ్డిస్తున్న మంత్రి నారా లోకేశ్, చిన్నారికి చాక్లెట్ ఇస్తూ..

- కార్తీక పౌర్ణమి వేడుకల్లో మంత్రి లోకేశ్
- మంగళాద్రి క్షేత్రంలో కోటి దీపోత్సవానికి హాజరు
- కాలినడకన గండాలయ స్వామి సన్నిధికి..
- మొక్కులు చెల్లించుకున్న మంత్రి నారా లోకేశ్

మంగళగిరి సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మంగళాద్రి క్షేత్రంలో శుక్రవారం సాయంత్రం జరిగిన కార్తీక పౌర్ణమి వేడుకల్లో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. తొలుత దిగువ సన్నిధిలో ఉత్తర గాలిగోపురం వద్ద ఓం శ్రీ మణిద్వీపం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోటి దీపోత్సవంలో పాల్గొని అఖండ కోటి దీపం వెలిగించారు. అంతకుముందు అర్చకస్వాములు, వేద పండితులు మంత్రి లోకేశ్‌కు ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంగళాద్రి పర్వతంపై కొలువుదీరిన శ్రీపానకాలస్వామిసన్నిధిని చేరుకున్నారు. అక్కడి నుంచి పర్వత శిఖరాగ్రాన వేంచేసియున్న గండాలయస్వామి సన్నిధికి కాలిన డకన చేరుకున్నారు. అక్కడ అఖండ గండ దీపంలో నూనె వడ్డించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సనాతన ధర్మ రక్ష సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గండ భేరుండ జ్వాలా దీపోత్సవంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. 300 కిలోల ఆవు నెయ్యితో 600 మీటర్ల కాటన్ క్లాత్‌తో జ్వాలా దీపాన్ని వెలిగించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి లోకేశ్‌కు ఆశీర్వచనాలు అందజేశారు. మంత్రి లోకేశ్ తొలిసారిగా గండాలయస్వామి సన్నిధికి రావడంతో పెద్దఎత్తున బాణాసంచా కాల్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ అన్నపురెడ్డి రామ కోటిరెడ్డి, సనాతన ధర్మ రక్ష సేన అధ్యక్షుడు ఆకురాతి నాగేంద్రం, కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



మంత్రి నారా లోకేశ్‌తో సనాతన ధర్మ రక్ష సేన ప్రతినిధులు

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బృందం

- డ్యాష్ బోర్డులో వివరాలు వెల్లడి
- గ్రీవెన్స్‌లో సీఆర్డీఏ ఏసీ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్
- రైతుల నుంచి వినతుల స్వీకరణ

తుళ్లూరు, నవంబరు 15: అమరావతి రైతులు గ్రీవెన్స్‌డేలో విన్నవించిన సమస్యలను పరిష్కరిచేందుకు అదనపు కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్ చంద్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఒక డ్యాష్ బోర్డును ఏర్పాటు చేశారు. గ్రీవెన్స్ డేతోపాటు సీఆర్డీఏ ప్రధాన కార్యాలయానికి వచ్చే రైతుల సమస్యలను ఈ బృందం తీసుకొని వాటిని పరిష్కరిస్తుంది. రోజు వచ్చే సమస్యలు వాటి పరిష్కారం తదితర గణాంకాలను డ్యాష్ బోర్డులో ఎప్పటికప్పుడు పొందుపరుస్తున్నారు. గ్రీవెన్స్ డే ప్రారంభించి ఇప్పటికి ఎనిమిది వారాలు కాగా రైతుల నుంచి వచ్చిన సమస్యలు 740. పరిష్కరించినవి 576. పరిష్కారం కావాల్సినవి 164 ఉన్నాయి.

రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికారసంస్థ(సీఆర్డీఏ) కమిషనర్ కాటంనేని భాస్కర్ ఆదేశాలమేరకు సీఆర్డీఏ అదనపు కమిషనర్ జీ.సూర్య సాయి ప్రవీణ్‌చంద్ నేతృత్వంలో శుక్రవారం గ్రీవెన్స్ డేని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజధాని గ్రామాల్లోని రైతులు ఎప్పటి నుండో అపరిష్కృతంగా వున్న వారి సమస్యలను గ్రీవెన్స్‌లో విన్నవిస్తుండగా, వీలైనంతవేగంగా ఆయా సమస్యలకు పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. ఎంతటి క్లిష్ట సమస్య నైనా ఆ రోజే పరిష్కరించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. సమస్య పెద్దదయితే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, 15 రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. తనతో పాటు రాజధాని భూ వ్యవహారాలకు సంబంధించిన డిప్యూటీ కలెక్టర్లు, డెవలప్‌మెంట్ ప్రమోషన్, ప్రణాళిక, సోషల్ డెవలప్‌మెంట్‌తోపాటు స్థానిక రెవెన్యూ అధికారుల వేదికగా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు.



రాజధాని ప్రాంత రైతుల సమస్యలు వింటున్న సీఆర్డీఏ అదనపు కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్



జ్వాలా తోరణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులు

వైభవంగా జ్వాలాతోరణోత్సవం

దుగ్గిరాల, నవంబరు 15: మండలంలోని పలుగ్రామాల్లోని శివాలయాలు కార్తీకపౌర్ణమి పర్వదిన సందర్భంగా భక్తులతో కళకళలాడాయి. భక్తులు శివాలయాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు, పూజాకార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు, స్వామి వారి ఉత్సవమూర్తులు, చిత్రపటాలతో తరలి వచ్చి ఆలయ ముఖ్యద్వారాలవద్ద ఏర్పాటుచేసిన జ్వాలా తోరణాన్ని వెలిగించిన దృశ్యాన్ని తిలకించారు. స్థానిక మణికంఠ అయ్యప్పస్వామి ఆలయం, కొత్తలాకు వద్ద నున్న అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలోను శివలింగాకార లక్ష ఒత్తుల దీపారార్చన జరిపారు. దుగ్గిరాలలోని నాగేశ్వరస్వామివారి ఆలయంలో జ్వాలా తోరణోత్సవాన్ని నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కాకుమాను, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ పఠాన్ మౌలాలి ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్‌ల మరమ్మతుల నిర్వహణ సందర్భంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు సహకరించాలని కోరారు.

17న గౌడ సంఘ ఆధ్వర్యంలో

కార్తీక వన సమారాధన

తాడేపల్లి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామంలోని మామిడి తోటలో ఈ నెల 17న గౌడ సంఘం ఆధ్వర్యంలో వనసమారాధన నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఉన్నతాధికారులు, రాష్ట్ర, జిల్లా, గౌడ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు. తాడేపల్లి మండల సంఘం నాయకులు, ప్రతినిధులు పాల్గొని గౌడ వన సమారాధనను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

విష సంస్కృతిని వ్యాప్తి చేసిన జగన్ రెడ్డి

ఫిరంగిపురం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని రాజకీయాల్లో సోషల్ మీడియాను ఉపయోగించుకొని భూతులతో విష సంస్కృతిని వ్యాప్తిచేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కిందని రాష్ట్ర మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాదు అన్నారు. శుక్రవారం ఫిరంగిపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు గిట్టని రాజకీయాల పక్షాల నాయకులను, తల్లి, చెల్లితో సహా సోషల్ మీడియా ద్వారా భూతులతో తిడుతూ వైస్ జగన్‌మోహన్‌రెడ్డి దుస్సాహసం చేశారని దుయ్యబట్టారు. రాజకీయ వ్యవస్థ కార్యకర్తలకు విలువ లేకుండా చేసి తనకు తానే బాసుగా నియమించుకొని ఎన్నో దురాగతాలకు పాల్పడ్డారని విమర్శించారు. వైసీపీ లాంటి పార్టీ ప్రజాస్వామ్యంలో ఉండకూడదన్నారు. వ్యవస్థలను లెక్కచేయనివారిని రాజకీయాల్లో రాకుండా చేయాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న వీఐటీ లైబ్రేరియన్ వీరాంజనేయులు

పుస్తక పఠనం పై అవగాహన

తుళ్లూరు, నవంబరు(ఆంధ్రజ్యోతి) వీఐటీ(వేలూరు ఇనిస్టూట్ ఆఫ్ టెక్నాలజీ) ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మందడం జడ్పీ హైస్కూల్లో పుస్తక పఠనంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వీఐటీ స్కూల్ ఆఫ్ లా డీన్ డాక్టర్ బెనర్జీ చక్కా మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలను చదివే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. వీఐటీ లైబ్రేరియన్ వీరాంజనేయులు మాట్లాడుతూ, స్వాతంత్ర్యోద్య మమంలో గ్రంథాలయాల పాత్రను వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఝాన్సీ, లాస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

తుళ్లూరులో.. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా తుళ్లూరు లైబ్రరీలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. మేరిమాత పాఠశాల, కేవీఆర్ జడ్పీ హైస్కూలు విద్యార్థులు 180 మంది వ్యాస రచన పోటీల్లో పాల్గొన్నారు. పర్యవేక్షులుగా ఉపాధ్యాయులు కే.హనుమంతురావు, ఎస్‌కే మున్నీ, కే.నందిని పాల్గొన్నారు.

నీళ్ల స్వామికి నివాళులు

ఫిరంగిపురం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఫిరంగిపురంకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించిన ఫాదర్ డీసీఎల్ ఇన్నయ్య మహోన్నతుడని రాష్ట్ర మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదు అన్నారు. శుక్రవారం ఫిరంగిపురంలోని బాల ఏసు చర్చి ముందున్న డీసీఎల్ ఫాదర్ ఇన్నయ్య విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. ఫాదర్90వ జయంతిని పురస్కరించుకొని ఇన్నయ్య సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఫిరంగిపురంలోనే గాక సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, నరసరావుపేటలలోనూ అనేక సామాజిక కార్యక్రమాలను చేశారన్నారు. గుంటూరు పట్టణంలో మంచి నీటి పథకం అమలు కోసం డిజైన్‌లు చేశారని, అనంతరం ఆరోగ్యం సహకరించక మృతి చెందారన్నారు. కార్యక్రమంలో వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, విక్టోరియా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కరస్పాండెంట్ బెల్లంకొండ ఇన్నయ్యజోజయ్య, బీజేఎస్ రాజాచౌదరి, వర ప్రసాదు యాదవ్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఫాదర్ డీసీఎల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాదు తదితరులు

కచ్చితమైన అంచనాలతోనే

విపత్తుల నియంత్రణ

తాడేపల్లి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో శుక్రవారం ప్రకృతి వైపరీత్యాలు, మానవ తప్పిదాల వల్ల కలిగే విపత్తులను సక్రమంగా నియంత్రించాలంటే ప్రమాదాలపై సరైన అంచనా, స్పందించడం ఉండాలని కేఎల్‌యూ ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ కె.శరత్‌కుమార్ అన్నారు. కేఎల్‌యూలో శుక్రవారం బీఏ ఐఏఎస్ ఆధ్వర్యంలో జరిగిన 'విపత్తు నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థ' అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. వాతావరణ శాస్త్ర అధ్యయన విభాగ ఆచార్యులు డాక్టర్ జీసీహెచ్ సత్యనారాయణ, బీఏ ఐఏఎస్ విభాగాధిపతి, డాక్టర్ బి.శివనాగయ్య, వీసీ సారథివర్మ, ప్రోవీసీలు ప్రసాద్, వెంకటరామ్, రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, డాక్టర్ కె.అనిల్‌కుమార్, డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం నూతన కమిటీల ఏర్పాటు

మంగళగిరి సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పాతమంగళగిరి సీతారామస్వామి కోవెల వద్ద గల గౌడ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం జరిగిన నియోజకవర్గ గౌడ సంఘం సమావేశంలో నూతన కమిటీలను ప్రకటించారు. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా కాటూరి పావని, దుగ్గిరాల మండల అధ్యక్షుడిగా జూపల్లి వెంకటేశ్వరరావు, మంగళగిరి మండల అధ్యక్షుడిగా కంచర్ల రాజేష్, మంగళగిరి పట్టణ మహిళా అధ్యక్షురాలిగా రేఖా వకుళదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షుడిగా యెనుమల నరసింహారావులతోపాటు కమిటీ సభ్యులను ప్రకటించారు. వీరికి గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాకా రామగోపాల్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు తుళ్లూరు శ్రీనివాసరావు నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కమిటీలు గౌడ సంఘీయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతోపాటు సంఘం బలోపేతానికి పాటుపడాలని సూచించారు. గౌడ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వాకా మాధవరావు, నేతలు చెన్ను శ్రీనివాసరావు, వాకా సాంబశివరావు, పలగాని తాతారావు, యెమినేని కోటేశ్వరరావు, వాకా మంగారావు, లచ్చి తులసీదాసు, తాతా కోటయ్య, తాతా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై కార్మికుల నిరసన



మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న ఏసీసీ సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు

తాడేపల్లి టౌన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): తమకు చట్టపరంగా, న్యాయపరంగా రావాల్సిన బకాయిల కోసం ఏసీసీ సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు శుక్రవారం మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావుమాట్లాడుతూ యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలని హితవు పలికారు. కోర్టు తీర్పులను సైతం ధిక్కరిస్తారా అని ప్రశ్నించారు. న్యాయస్థానాలపై గౌరవం ఉంచైనా కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని 370 కుటుంబాలతో ముడిపడి ఉన్న ఏసీసీ సిమెంటు ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కె ఆదినారాయణ, సూరి, సాంబయ్య, యెహోషువ, ఆశీర్వాదం, బి నవనీతం, శారద, నారమ్మ, రమాదేవి, టి నాగేశ్వరరావు, గురవయ్య, ఇమాంబి, సాంబశివరావు, ఎస్‌కె జానీ ఆశిష్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణ యజమానిపై కేసు

- ఒక దుకాణం లో లైసెన్సు రద్దుకు సిఫార్సు
- పెమ్మసాని ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన అధికారుల తనిఖీలు

ప్రత్తిపాడు, నవంబరు 15: కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశాలతో ప్రత్తిపాడులో అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్న ఒక దుకాణంపై వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించి, కేసు నమోదు చేశారు. శుక్రవారం ఉదయం ఒక రైతు ప్రత్తిపాడులోని మోహన్ ట్రేడర్స్‌లో 2 బస్తాల ఎరువులు కొనుగోలు చేయగా, దుకాణ యజమాని అతని వద్ద నుంచి రూ.200 అధికంగా డబ్బులు వసూలు చేశాడు. పైగా బిల్లు ఇవ్వకుండా ఒక చిన్న స్లిప్పుపై స్టాంపు వేసి ఎరువులను తమ స్టాక్ పాయింట్ నుంచి తెచ్చుకోమని చెప్పారు. అయితే ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ స్పందిచ లేదు. దీంతో ఆ రైతు శుక్రవారం వట్టిచెరుకూరు మండలం వచ్చిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు దృష్టికి తీసుకెళ్లడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తరువాత వ్యవసాయ శాఖ అధికారులు ఉరుకులు పెట్టి ఓ దుకాణంపై కేసు నమోదు చేశారు. అంతే కాకుండా ఎరువుల అమ్మకాలకు సంబంధించిన లైసెన్సు రద్దుకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేసినట్టు ప్రత్తిపాడు ఏవో అరుణ కుమారి తెలిపారు. మిగిలిన అన్ని దుకాణాలలోనూ ఎమ్మార్పీ ధరలకే ఎరువులు అమ్మకాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

గత ప్రభుత్వంలో దళితులపైనా వేధింపులు

- టీడీపీ గ్రీవెన్స్‌లో వైసీపీ బాధితుల ఫిర్యాదులు

అమరావతి, నవంబరు15(ఆంధ్రజ్యోతి): దళితులమైన తమనూ గత ప్రభుత్వంలో వేధింపులకు గురి చేశారని వైసీపీ బాధితులు వాపోయారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ప్రజావినతులు స్వీకరించారు. పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన గంటిపోగు స్టీవెన్‌బాబు అర్జీ ఇచ్చి, దళితుడనైన తనపై గతంలో వైసీపీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తప్పుడు కేసు పెట్టి వేధించారని వాపోయారు. తప్పుడు కేసు అని తెలిసినా సీఐ చార్జీషీట్ దాఖలు చేశారని, తనపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని కోరారు. వైసీపీ నేతల దౌర్జన్యాలను ఎదిరించి, పార్టీ కోసం పని చేసి, జైలుకు వెళ్లిన తనను కులం పేరుతో దూషిస్తూ దౌర్జన్యం చేస్తున్నారని పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలానికి చెందిన దాసరి అజయ్‌కుమార్ ఫిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్యే అండతో జే. రాములు అనే వ్యక్తి శ్రీశైలంలోని వడియరాజుల సత్రంలోకి ఇతరులను తెస్తూ, ఇదేమని అడిగిన వారిపై దౌర్జన్యం చేస్తున్నాడని సత్రానికి చెందిన సభ్యులు ఫిర్యాదు చేశారు. తాము కొనుగోలు చేసిన స్థలాన్ని పిల్లల పెళ్లిళ్ల కోసం అమ్ముకోవాలని చూస్తే.. వైసీపీ నేతలు ఆక్రమించి, తమపైనే దౌర్జన్యం చేస్తున్నారని శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన దాసరి బోడయ్య, లక్ష్మమ్మ వాపోయారు. కబ్జా దారుల నుంచి భూమిని తమకు ఇప్పించాలని కోరారు. సీఎం చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, కూటమి ప్రభుత్వంపై నెల్లూరు జిల్లా కోవూరుకు చెందిన మునగాల హరీశ్‌రెడ్డి వైసీపీ సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారని నంద్యాల జిల్లా గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి ఫిర్యాదు చేశారు. హరీశ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదనపు కట్నం కోసం తన మనవరాలిని చంపిన అత్తింటి వారిపై కేసు పెడితే పోలీసులు పట్టించుకోలేదని గుంటూరు జిల్లా రావెలకు చెందిన షేక్ మౌలాలీ ఫిర్యాదు చేశారు. నిందితులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

పాడి రైతుల సంక్షేమమే 'సంగం' ధ్యేయం

కాకుమాను, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): పాడి రైతుల సంక్షేమమే సంగం డెయిరి ధ్యేయమని సంగం డెయిరి డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని గార్లపాడు పాల కేంద్రం వద్ద ఇటీవల గ్రామానికి చెందిన మునూరి రమేష్‌బాబుకు చెందిన రెండు గేదెలు ఫుడ్ పాయిజన్‌తో మృతి చెందాయి. డీవీసీ అభయ పశు సంక్షేమ పథకం (ఇన్సూరెన్స్) ద్వారా రూ. 1,25,000 చెక్కులను బాపట్ల జోనల్ మేనేజర్ వీరేంద్ర కుమార్‌తో కలసి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాడి రైతుల అభ్యున్నతికి డెయిరి ఎన్నో పథకాలు అమలు చేస్తుందన్నారు. పాడి రైతులకు, పశువులకు బీమా సదుపాయాన్ని అందిస్తున్న ఘనత , పొన్నూరు ఎమ్మెల్యే , సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌కే దక్కుతుందన్నారు. బాపట్ల జోనల్ మేనేజర్ వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ బీమా ప్రీమియంలో 40 శాతం పాడి రైతులు, మరో 40 శాతంను సంగం డెయిరి, 20 శాతం ప్రీమియం స్థానిక సొసైటీలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ కో ఆర్డినేటర్ సుధీర్‌బాబు, కార్యదర్శి సాంబశివరావు, రూట్ సూపర్‌వైజర్ గంగాధర్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



ఐవోటి టెక్‌ఎక్స్‌పో ప్రదర్శన ప్రారంభిస్తున్న కెఎల్‌యూ ప్రోవీసీ డాక్టర్ రాజశేఖర్‌రావు

కేఎల్‌యూలో ఐవోటీ టెక్ ఎక్స్‌పో

తాడేపల్లి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో శుక్రవారం ఐవోటీ టెక్ ఎక్స్ పో ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడంతోపాటు వారికి సైన్స్ పట్ల ప్రాథమికంగా అవగాహన కల్పించడం కోసం ఈ ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని బీఈఎస్ 2 విభాగాధిపతి డాక్టర్ పీఎస్‌వీ బాలసుబ్రహ్మణ్యం అన్నారు. వర్సిటీలోని కంప్యూటర్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో మొదటి ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల ఐఓటీ, ఎలక్ట్రిక్ వాహనాలు, పరికరాలకు రూపకల్పన చేసి వాటికి సరికొత్త ఆలోచనలు జోడించి ఎక్స్‌పోలో ప్రదర్శించారు. ఈప్రదర్శనలో మొత్తం 198 బృందాలుగా విద్యార్థులు పాల్గొన్నారని ఆచార్య సుబ్రహ్మణ్యం తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచన బృందాలను ఎంపిక చేసి బహుమతులను అందించారు. కార్యక్రమంలో వీసీ సారథి వర్మ, ప్రోవీసీలు ప్రసాద్, వెంకటరామ్, రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎఫ్ఈడీ డైరెక్టర్ డాక్టర్ జగదీష్, ఎఫ్ఈడీ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుమన్, డాక్టర్ బాల సుబ్రహ్మణ్యం, హనుమంతరావు, పాల్గొన్నారు.

సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): బుర్రిపాలెం రోడ్డులోని చంద్రకళ, పీజీ కళాశాలలో శుక్రవారం సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు. నాగార్జున యూనివర్శిటీ ఇంగ్లీష్ ప్రొఫెసర్ షకీలాబేగం వ్యక్తిగత, వృత్తిపర నైపుణ్యాల అభివృద్ధికి అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షారోన్ లిల్లీ, మేనేజర్ వాసు, ఫార్మసీ ప్రిన్సిపల్ దుర్గారావు, విభాగాధిపతులు పాల్గొన్నారు.



రైలు నుంచి జారిపడి యువకుడు మృతి

తెనాలి క్రైం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): విజయవాడ-ఒంగోలు ప్రధాన రైలు మార్గంలోని చుండూరు-మోదుకూరు స్టేషన్ల మధ్య గుర్తు తెలియని యువకుడు రైలు నుంచి జారి పడ్డాడు. అతనిని 108లో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడని శుక్రవారం తెనాలి రైల్వే పోలీసులు తెలిపారు. శుక్రవారం ఉదయం చుండూరు-మోదుకూరు స్టేషన్ల మధ్య గుర్తు తెలియని 30-35 సంవత్సరాల వయసు కలిగిన యువకుడు రైలు నుండి జారి పక్కనే ఉన్న పొదలలో పడి ఉండగా రైల్వే కీమెన్ గుర్తించాడు. మృతుడు ఉత్తర భారతదేశ ప్రాంతానికి చెందిన వాసిగా కనిపిస్తున్నాడని, వ్యక్తిగత సమాచారం లభించకపోవడంతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

అంగలకుదురులో కరెంట్ స్తంభాన్ని ఢీ కొట్టిన కారు

తెనాలి రూరల్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): వేగంగా వస్తున్న కారు విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో విద్యుత్ వైర్లతో సహా స్తంభం నేలవాలింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు - సంగంజాగర్లమూడి - తెనాలి ప్రధాన రోడ్డుపై వడ్లమూడి మీదుగా అంగలకుదురు చెరువు మలుపు వద్ద కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి విద్యుత్ పోల్ విరిగింది. కారులో ఎయిర్ బ్యాగ్‌లు ఓపెన్ అయి ముగ్గురు యువకులు సురక్షితంగా బయటపడ్డారు. ఆ సమయంలో రోడ్డుపై ఎవ్వరూ లేకపోవడంతో పెద్దప్రమాదమే తప్పింది. ఆ యువకులు ఓ యూనివర్శిటీలో చదివే విద్యార్థులుగా గుర్తించారు. కారులో యువకులు దాదాపుగా 100 నుండి 120 కిలీమీటర్ల వేగంతో వాహనాన్ని మలుపు తిప్పే ప్రయత్నంలో అదుపుతప్పినట్లు గ్రామస్థులు ఆరోపించారు. విద్యుత్ స్తంభానికి అయిన ఖర్చులు యువకులే చెల్లిస్తామనడంతో వారిపై ఎటువంటి చర్యలకు ఉపక్రమించలేదని అధికారులు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో విశ్రాంత సివిల్‌సప్లై ఉద్యోగి మృతి

తెనాలి రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి లారీ ఢీ కొట్టడంతో విశ్రాంత సివిల్‌సప్లై ఉద్యోగి మృతిచెందిన ఘటన శుక్రవారం తెనాలి - మంగళగిరి ప్రధాన రహదారిపై కఠెవరం సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యార్లగడ్డ హనుమంతరావు (73) హైదరాబాద్‌లో సివిల్ సప్లై ఉద్యోగిగా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. ఇతడి స్వగ్రామం పెదరావూరు కాగా తెనాలిలోని యూనిహోం అపార్ట్‌మెంట్ కొనుగోలు చేసుకుని అక్కడ నివాసముంటున్నాడు. ప్రతిరోజు సాయంత్రం ద్విచక్రవాహనంపై తెనాలి శివారు పంటపొలాలకు వెళ్లి రావడం అలవాటు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం కఠెవరం వెళ్లి తిరిగి తెనాలి వస్తున్న క్రమంలో ప్రధాన రహదారిపై లారీ అతడి ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. వాహనం నుంచి కిందపడిన హనుమంతరావుపై లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రతాప్‌కుమార్ తెలిపారు.

రేపు షుగర్, గుండె వ్యాధులపై అవగాహన

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): షుగర్, గుండె జబ్బులపై అవగాహన శిబిరం ఆదివారం నిర్వహిస్తామని డాక్టర్ ఎస్‌వీ కృష్ణారావు తెలిపారు. గంగానమ్మపేటలోని కృష్ణా మెడికేర్‌లో నిర్వహించే శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

రేపు వైద్య శిబిరం

పొన్నూరు టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17వ తేదీన రోటరీ క్లబ్ పొన్నూరు ఆధ్వర్యంలో ఉచిత రక్త నాళాల పరీక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రవి రాకేష్ దేవ్ తెలిపారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో రోటరీ క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తునట్లు చెప్పారు. వాస్కులర్ హాస్పటల్ ఆధ్వర్యంలో జరిగే వైద్య శిబిరంలో రక్త నాళాల వైఫల్యం, రక్తం గడ్డకట్టడం, శిరలు, ధమనుల వ్యాధులు, స్టెమ్ సెల్ థెరపీలు వంటి వైద్య సేవలు అందించనునట్లు చెప్పారు. ఈ శిబిరానికి హాజరై ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా పొన్నూరు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రోటరీ కార్యదర్శి నన్నపనేని బాలకృష్ణ, బి రామారావు, పాములపాటి రవీంద్ర, తోట భాను తదితరులు పాల్గొన్నారు.

రేపు బ్రాహ్మణ పరిషత్ వన సమారాధన

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన జరుగుతుందని అధ్యక్షుడు కోట పార్థసారధి తెలిపారు. నూకల రామకోటేశ్వరరావు కల్యాణ మండపంలో నిర్వహించిన సమారాధనలో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తామన్నారు. ఏకాదశి రుద్రాభిషేకం, మాజీ అధ్యక్షునికి సన్మానం జరుగుతుందని, సమారాధన జయప్రదం చేయాలని కోరారు.

అంకమ్మరావుకు ఘన నివాళి

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పేదల అభ్యున్నతికి కమ్యూనిస్టు పార్టీ నాయకులు బొల్లిముంత అంకమ్మరావు కృషి చేశారని అరసం నాయకులు కనపర్తి బెన్‌హర్ చెప్పారు. సీపీఐ కార్యాలయంలో శుక్రవారం కాకర్లమూడి మాజీ సర్పంచ్ అంకమ్మరావుకు ఘన నివాళి అర్పించారు.

అసంపూర్తిగా ములుకుదురు ఎత్తిపోతల పథకం

- 2018లో నిర్మాణం ప్రారంభం
- వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో నిలిచిన పనులు
- ఐదేళ్లుగా రైతున్నల ఎదురుచూపులు



ఆరుబయట వదిలివేసిన మోటారు పంపులు



పిచ్చి చెట్ల మధ్య అసంపూర్తిగా ఉన్న పంప్ హౌస్

పొన్నూరు టౌన్, నవంబరు 15: రైతుల సాగు వెతలు తీర్చేందుకు 2018లో నిర్మాణం ప్రారంభమైన ములుకుదురు ఎత్తిపోతల పథకం నిర్మాణం అసంపూర్తిగా మారింది. ములుకుదురు గ్రామం సాగు నీటి కాల్వలకు చివరిగా ఉండటంతో ప్రతి ఏటా పంట సాగుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సకాలంలో కాల్వల ద్వారా నీరు విడుదల కాకపోవటం, విడుదలైన నీరు చివరి వరకు రాకపోవటంతో రైతుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. అయితే రైతుల బాధలు గమనించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మైక్రో ఇరిగేషన్ అధికారులను సంప్రదించి రైతుల ఇబ్బందులు తొలగించటానికి కృషి చేయాలని కోరారు. ములుకుదురు గ్రామ సమీపం నుంచి వెళ్లే కొల్లిమర్ల డ్రెయిన్ వృథా నీటిని ఎత్తిపోయటం ద్వారా పంట పొలాలను సాగుకు అనూకూలంగా మార్చవచ్చని సూచనలు ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ప్రభుత్వంతో మాట్లాడి రూ.3.77 కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పథకం నిర్మాణానికి అనుమతులు సాధించటమే కాకుండా నిర్మాణ పనులు ప్రారంభించారు. మొత్తం ప్రాజెక్టు వ్యయంలో రూ.3.14కోట్లు నాబార్డ్ నుంచి రుణంగా మంజూరు చేయించారు. ఈ ఎత్తిపోతల పథకం నిర్మాణం దాదాపు 70శాతం పూర్తి అయ్యింది.

ములుకుదురు ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్న తరుణంలో 2019 ఎన్నికలో వైసీపీ గెలిచింది. దీంతో ఈ ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను నాటి పాలకులు కమిషన్ల కోసం కకుర్తిపడి నిలిపివేయించారని ఆరోపణలు ఉన్నాయి. ఐదు సంవత్సరాలుగా పనులు పూర్తి కాకపోవటంతో పథక నిర్మాణం అసంపూర్తిగా మారిపోయింది. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన పైప్‌లైన్, పంప్ హౌస్‌లు పిచ్చిమొక్కల నడుమ నిర్వీర్యం అవుతున్నాయి. లక్షలాది రూపాయల వ్యయంతో సమకూర్చుకున్న అత్యధిక హార్స్‌పవర్ సామర్థ్యం కలిగిన మోటార్లు భద్రపర్చకుండా ఆరుబయట వదిలివేయటంతో మోటార్లు తుప్పపట్టి పనికిరాకుండా పోయాయి. ఎండకు ఎండి, వానకు తడిసిన మోటార్లు పూర్తిగా పనికిరాకుండా పోయాయని రైతుల్లో ఆవేదన ఉంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ పథకం పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేసేలా ప్రయత్నాలు సాగుతున్నాయి., ఈ పథక నిర్మాణం పూర్తయితే వేలాది ఎకరాల పంట భూములు సస్యశామలమవుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు



శివాజీచౌక్‌లో వెలిగించిన కార్తీక దీపాలు

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆలయాలలో శుక్రవారం కార్తీక పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల్లోని ఆవరణల్లో కార్తీక దీపాలు వెలిగించారు. వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, గంగానమ్మపేటలోని శ్రీపర్వత వర్ధిని సమేత రామేశ్వరాలయం, రామలింగేశ్వరపేటలోని రామలింగేశ్వరస్వామి ఆలయం, మారీసుపేట శివాలయంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శుక్రవారం పురస్కరించుకుని కొత్తపేట అష్టలక్ష్మి ఆలయంలో మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు. శివాజీ చౌక్‌లో కాశీమాత ఆలయ ఆవరణలో శివలింగాకృతిని రంగులు, పూలతో ఏర్పాటు చేసి కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం ఆలయం ఎదుట అన్నదానం చేశారు.

● పొన్నూరు టౌన్: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం శైవాలయాల్లో శివనామ స్మరణతో మారుమోగాయి. పలు ఆలయాలో స్వామివార్ల మూలవిరాట్‌లకు పంచామృత అభిషేకాలు జరిపారు. పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సహస్రలింగేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన జరిగింది. సాయంత్రం జ్వాలా తోరణం నిర్వహించారు. కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. ఆలయ అనువంశిక ధర్మకర్త రాజా వాసిరెడ్డి శుభా స్వరూప్ ఆలయానికి ఆవు దూడ బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో గో పూజ నిర్వహించి జ్వాలా తోరణం వెలిగించారు. చేబ్రోలులోని నాగేశ్వర స్వామి ఆలయం, బ్రహ్మేశ్వర స్వామి ఆలయం, వడ్లమూడిలోని క్వారీ బాల కోటేశ్వర స్వామి ఆలయాలో కార్తీక పౌర్ణమి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.



ఆశీర్వచనం పొందుతున్న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి శివశంకర్‌రావు, కోటి దీపోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ దంపతులు

వైభవంగా కోటి దీపోత్సవము, జ్వాలా తోరణము

పెదకాకాని, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పెదకాకాని మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భగా భక్తులు యజ్ఞాల బావి వద్ద కార్తీకమాస స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపారాధనలు చేసినారు. తర్వితగతిన దర్శనము, స్వామి వారికి అభిషేకాలు జరిపించుకున్నారు. క్యూలైనులలో భక్తులకు ఉచితంగా పాలు, మజ్జిగ, తాగు నీరు అందించారు. హైకోర్టు విశాంత్ర న్యాయమూర్తి జస్టిస్ బి.శివశంకర్ మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారము సాయంత్రం శాసనసభ్యుడు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దంపతులు దేవస్థానాన్ని దర్శించారు. ఆలయ ఉపకమీషనరు కె.బి.శ్రీనివాసరావు, ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద మంత్రోచ్చరణల నడుమ మేళతాళాలతో సాదర స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించే కోటి దీపోత్సవం, జ్వాలా తోరణం పూజలలో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జీవితగతిని మార్చే పుస్తక పఠనం: తహసీల్దార్

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పుస్తక పఠనం విద్యార్థుల జీవితగతినే మార్చివేస్తాయని, జీవితంలో ఉన్నత స్థానానికి చేరుస్తాయని తహసీల్దార్ కె.వి గోపాలకృష్ణ చెప్పారు. బుర్రిపాలెం రోడ్డులోని వివేకానంద సెంట్రల్ స్కూల్‌లో కల్చరల్ ఫెస్ట్‌లో భాగంగా శుక్రవారం పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. కార్యక్రమంలో. డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ, బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, రాధాకృష్ణమాచార్యులు, రామరాజు, షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు. నెహ్రూరోడ్డులోని శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను విశ్రాంత ఉపాధ్యాయులు రాయపాటి శివనాగేశ్వరరావు ప్రారంభించారు.

● కొల్లిపర: గ్రంథాలయాల ద్వారా నూతన పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మున్నంగిలో జరిగిన గ్రంథాలయా వారోత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి గ్రంథాలయ అధికారి నాగసాంబశివరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారులు సుబ్బారావు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మేకప్‌మెన్ మాధవరావుకు జీవిత సాఫల్య పురస్కారం



మేకప్‌మెన్ మాధవరావును కృష్ణ జీవితసాఫల్య పురస్కారంతో సత్కరిస్తున్న రాజకుమారి, సాయిమాధవ్, సుధాకర్ తదిరులు

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మేకప్‌మెన్ చేబ్రోలు మాధవరావుకు సూపర్ స్టార్ కృష్ణ జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శుక్రవారం రాత్రి కృష్ణ ద్వితీయ వర్ధంతి నిర్వహించారు. కళల కాణాచి, వేదగంగోత్రి ఫౌండేషన్, కృష్ణ కల్చరల్ వింగ్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో మహిళ కమిషన్ మాజీ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి, రచయిత బుర్రా సాయిమాధవ్, ఈదర వెంకట పూర్ణచంద్, జీవీ వరప్రసాద్, తాడిబోయిన హరిప్రసాద్, నన్నపనేని సుధాకర్, సినీ దర్శకుడు వన్నెంరెడ్డి రాజా ప్రసంగించారు. భీమవరం మోహన్ ఆర్కెస్ట్రా కళాకారులు కృష్ణ నటించిన పాటలతో అలరించారు.

క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

● పట్టణ టీబీ యూనిట్ సూపర్‌వైజర్ డాక్టర్ రవికుమార్

తెనాలి, మారీసుపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రజలు క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని పట్టన టీబీ యూనిట్ సూపర్‌వైజర్ డాక్టర్ రవికుమార్ అన్నారు. స్థానిక మారీసుపేటలోని 9వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో శుక్రవారం పారిశుధ్య కార్మికులకు బీసీజీ టీకాలను వేశారు. కార్యక్రమంలో పట్టణ టీబీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ రవికుమార్ పాల్గొని కార్మికులకు టీబీ వ్యాక్సిన్ అందించి క్షయ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నజీర్, సచివాలయ శానిటరీ సెక్రటరీ ఏ జోష్న, రాజేష్, ఏఎన్ఎం పుష్పకుమారి, వాణి, మల్లేశ్వరిటీబీ సిబ్బంది దిలిప్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ నమోదుపై అపోహలు వద్దు

● జిల్లా ఇండస్ట్రీస్ జీఎం జయలక్ష్మి

తెనాలి, మారీసుపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఎంఎస్ఎంఈ నమోదుపై వ్యాపార సంస్థలు ఎటువంటి అపోహలకు పోవద్దని జిల్లా ఇండస్ట్రీస్ జీఎం జయలక్ష్మి అన్నారు. స్థానిక షరాఫ్‌బజారు మాజేటివారి వీధిలోని ది తెనాలి క్లాత్ మర్చంట్స్ (రిటైల్) అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఎంఎస్ఎంఈ నమెదుపై మున్సిపల్ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ పురపాలక సంఘ కమిషనర్ శేషన్న ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా జిల్లా ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ జయలక్ష్మి పాల్గొన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుదర్శన్ షాపు యజమానులు వ్యక్త పరిచిన పలు విషయాలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేసన్న, అసోసియోషన్ అధ్యక్ష, కార్యదర్శులు తిరువీధుల సాంబశివరావు, కోట మాలకొండలరావు, సభ్యులు ఎం శ్రీనివాసరావు, బాబూలాల్ జైన్, రవికృష్ణ, సాంబశివరావు, రవిశంకర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తాం

● అర్బన్ బ్యాంకు ఛైర్‌మన్ హరిప్రసాదరావు



అర్బన్ బ్యాంకు నూతన చెర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న హరిప్రసాదరావు

తెనాలి, మారీసుపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తామని ది తెనాలి కో అపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతన ఛైర్‌మన్ మంగమూరి హరిప్రసాదరావు (హరిబాబు) అన్నారు. స్థానిక కొత్తపేటలోని నెం.22 ది తెనాలి కో అపరేటివ్ అర్బన్ బ్యాంకు కార్యాలయంలో శుక్రవారం నూతన పాలకవర్గ సభ్యులుగా మంగమూరి హరిప్రసాదరావు (హరిబాబు), దొప్పలపూడి శ్యామ్‌సన్, కొణిదన నాగేంద్రలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డివిజనల్ సహకార బ్యాంకుల అధికారి మరియు డిప్యూటీ రిజిస్ట్రార్ కేవీ రామారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఇన్‌చార్జ్ సెక్రటరీ కేవీవీ అమరనాధ్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ పెండేల వెంకట్రావు, టీడీపీ పట్టణాధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్, జొన్నాదుల మహేష్, హెచ్‌సీవీ అధినేత కరణం వెంకటేశ్వరావు, ఎ.వెంకటేశ్వరావు, చుక్కపల్లి పెదబాబు, మంగమూరి యుగంధర్, సుంకర హరికృష్ణ, కౌన్సిలర్ దేసు యుగంధర్, పాలడుగు సురేంద్ర, బ్యాంకు సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో నాగారుపమ్మ తిరునాళ్ల



తిరునాళ్లకు నిర్మించిన విద్యుత్ ప్రభ

పొన్నూరు టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరులోని నాగారుపమ్మ తిరునాళ్ల శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. నాగారుపమ్మ తల్లి తిరునాళ్ల ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి నాడు నిర్వహిస్తారు. గ్రామస్తులు తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారి తిరునాళ్లను పురస్కరించుకుని ఆలయాని రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సాయంత్రం గ్రామ యువకుల ఆధ్వర్యంలో ప్రభల ఉత్సవం వైభవపేతంగా నిర్వహించారు. భారీ విద్యుత్ ప్రభలను నిర్మించి గ్రామ వీధులో ఊరేగించారు. రూరల్ సీఐ వై కోటేశ్వరరావు, ఎస్సై గండు కిరణ్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

జీఎస్టీతో ఏం కొనలేం తినలేం అన్న పరిస్థితి ఉంది

● సీపీఎం పోరుబాటలో బాబుప్రసాద్

తెనాలి రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఏ వస్తువు కొనాలన్నా జీఎస్టీ ట్యాక్స్‌తో కలిపి కొనుగోలు చేసే పరిస్థితి రావడంతో సామాన్య ప్రజలు కొనలేం.. తినలేం అన్న పరిస్థితికి దిగజారారని సీపీఎం తెనాలి ఏరియా నాయకులు కె.బాబు ప్రసాద్ ఆరోపించారు. ఈ నెల 8 నుంచి తెనాలి ప్రాంతంలో నిర్వహిస్తున్న ప్రజాపోరు ఉద్యమం ముగింపును పురస్కరించుకుని మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై దేశ వ్యాప్తంగా ప్రచార ఉద్యం చేపట్టాలని సీపీఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 8 నుంచి తెనాలిలో ప్రచార కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ నెల నుంచి విద్యుత్ చార్జీలు యూనిట్‌కు రూ.40పైసలు వంతున పెరగబోతున్నాయని ఇవి కాక రాబోయే కాలంలో యూనిట్‌కు ఒక రూపాయి పెంచబోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎం. సాంబిరెడ్డి, సీపీఎం నాయకులు ఎస్‌కె. హుస్సేన్ వల్లి, కె.రవికుమార్, పి.జోసేఫ్, ఎం.సాంబశివరావు, ఎన్.రాజ్యలక్ష్మి, వై ఈస్వరి, వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాసరావు,శెట్టి యేశోభు, కె.వెంకట్, పి.దాసు, ఎం.ఆధాం, యేసుపాదం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ధూళిపాళ్ళకు ప్రాధాన్యం ఇవ్వాలి: కాపు సంఘం నాయకులు

పొన్నూరు టౌన్, నవంబరు 15: పొన్నూరు ప్రజల గొంతుక అయిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌కు సరైన ప్రాధాన్యం ఇవ్వాలని పొన్నూరు పట్టణ, మండల కాపు సంఘం నాయకులు తీర్మానం చేశారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో కాపు సంఘం నాయకులు సమావేశమై పదవుల ప్రాధాన్యంలో పొన్నూరుకు ప్రాతినిధ్య కల్పించకపోవటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పట్టణ, మండలానికి చెందిన ఎస్సీ సెల్ నాయకులు సమావేశమైయ్యారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, మంత్రి పదవి, క్యాబినెట్ పదవి ఇవ్వకపోటాన్ని ఆక్షేపించారు. నరేంద్ర కుమార్‌కు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.



మలుపు మధ్యలో ప్రమాదకరంగా ఉన్న గుంత

ప్రమాదకరంగా సంగంజాగర్లమూడి వద్ద గుంత

తెనాలి రూరల్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని సంగంజాగర్లమూడి సంగమేశ్వరస్వామి వారి ఆలయానికి తెనాలికి వెళ్లే మార్గంలో ప్రధాన రహదారిపై ఉన్న మలుపు ప్రమాదకరంగా మారింది. ఒక్క పక్క ఉధృతంగా ప్రవహించే కొమ్మమూరు కాలువ మరో పక్క రోడ్డు మలుపు కనిపించకుండా పెరిగిన పిచ్చిమొక్కలతో నిండిన డ్రైన్ రెండింటి మధ్యలో ఉన్న రోడ్డుకు తారు, గుళకరాళ్లులేచి గుంతలామారింది. తెనాలి - అంగలకుదురు - నారాకోడూరు కూడలిగా గుంటూరు, పొన్నూరు వెళ్లేందుకు ఆ రోడ్డు మార్గంగా నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అధికారులు దృష్టిపెట్టి ఆ ప్రాంతంలో సమస్యలను పరిష్కరించి ప్రయాణం సురక్షితంగా జరిగేలా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

వరి కోతలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

● మండల వ్యవసాయాధికారి వెంకట్రావు





కొల్లిపర, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): డెల్టాలో ప్రస్తుతం వరి పంట కోత దశకు చేరింది.. ఈ సమయంలో అల్పపీడనం కారణంగా వర్షాలు పడితే రైతులు ముందస్తు జాగ్రత్తలతో వరికోతలకు శ్రీకారం చుట్టాలని మండల వ్యవసాయాధికారి వెంకట్రావు అన్నారు. శుక్రవారం ఆంధ్రజ్యోతికి తెలిపిన వివరాలు.

ప్ర: ఎన్ని రోజుల్లో వరికోతలు ప్రాంభమవుతాయి?

జ: వెద పద్ధతి ద్వారా ముందుగా వేసిన వరి పంట కోతదశకు వచ్చింది. రెండు మూడు రోజుల్లో రైతులు వరి కోతలు కోయటానికి సిద్ధమవుతున్నారు.

ప్ర: ఈ సంవత్సరం వరిలో దిగుబడులు ఏలా ఉంటాయి ?

జ: రైతులు ఆశించిన మేరకు వరిలో దిగుబడులు రావచ్చు. ఎకరానికి 35 బస్తాల నుంచి 40 బస్తాల వరకు దిగుబడి రావచ్చు.

ప్ర: వర్షంపై ముందస్తుగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?

జ: వర్షం పడి వరి కనుక పడిపోతే ధాన్యం మొలకెత్తకుండా ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలి.

ప్ర: వరి కోతలు సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?

జ: పూర్తిగా భూమి ఎండిన తర్వాత రైతులు యంత్రాల ద్వారా వరికోతలు కోయించాలి. భూమి తేమగా ఉన్నప్పుడు వరి కోతలు కోయడం వలన రైతులు నష్టపోవాల్సి వస్తుంది. వరి పంట నేలకు అనుకుంటే యంత్రాల ద్వారా కాకుండా కూలీలు చేత వరికోతలు కోయించాలి.

ప్ర: ధాన్యం నిల్వలకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?

జ: ధాన్యాన్ని నిల్వ పెట్టుకునే రైతులు యంత్రాల ద్వారా నూర్పిడి చేసి, తేమలేని ప్రదేశంలో ఆరబోసి పొడిగా అయిన తర్వాత నిల్వ చేసుకోవాలి.

ప్ర: రబీకి సాగునీరు అందిస్తారా?

జ: ఈ సంవత్సరం రబీకి కూడా ప్రభుత్వం సాగునీరు అందిస్తుంది.

ప్ర: రబీలో ఏ పంటలకు మొగ్గు చూపుతున్నారు?

జ: మొక్కజొన్న, జొన్న పంటలు వేయటానికి రైతులు మొగ్గు చూపుతున్నారు.

ప్ర: రెండో పంటకు ఎరువులు సిద్ధంగా ఉన్నాయా?

జ: రెండో పంటకు కూడా ఎరువులను సిద్ధం చేశాం.

ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేయాలి

● జేడీఏపీఎస్ఐఆర్‌డీ కేశవరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జేడీఏపీఎస్ఐఆర్‌డీ కేశవరెడ్డి

కొల్లిపర, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పని చేయాలని జేడీఏపీఎస్ ఐఆర్‌డీ కేశవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులతో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ఎంపీపీ భీమవరపు పద్మావతి అధ్యక్షత వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు పలు అంశాలపై సర్పంచ్‌లకు, ఎంపీటీసీ సభ్యులకు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి, ఈవోపీఆర్‌డీ భార్గవ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ సంజన సిన్హా

స్వయం ఉపాధికి నైపుణ్య శిక్షణ దోహదం

● సబ్ కలెక్టర్ సంజన సిన్హా

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మహిళల స్వయం ఉపాధికి నైపుణ్య శిక్షణ దోహదపడుతుందని సబ్ కలెక్టర్ సంజన సిన్హా చెప్పారు. డాక్టర్ శారదా సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. బుర్రిపాలెం రోడ్డులోని సర్వీస్ సొసైటీ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, సమాజానికి డాక్టర్ శారద చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. డాక్టర్ శారద మాట్లాడుతూ, బుర్రిపాలెం, చక్రాయపాలెం, చదలవాడ గ్రామాలకు చెందిన 100మంది మహిళలకు టైలరింగ్, బట్టల అల్లిక, డైయింగ్ వంటి వృత్తి విద్యల్లో నైపుణ్యాలు అందిస్తామన్నారు.



పొన్నూరు ఆర్టీసీ డిపోకు కేటాయించిన 3 బస్సులు

పొన్నూరు డిపోకు 3 నూతన ఆర్టీసీ బస్సులు

పొన్నూరు టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు ఆర్టీసీ డిపోకు 3 కొత్త బస్సులు కేటాయించినటట్లు డిపో మేనేజర్ టి.అజిత కుమారి శుక్రవారం తెలిపారు. పట్టణంలోని వీరాంజనేయస్వామి ఆలయంలో నూతన బస్సులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ అజితకుమారి మాట్లాడుతూ బాపట్ల, గుంటూరు మార్గంలో ఈ మూడు బస్సులను నడపనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.